# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 106 | మంగళవారం 15-04-2025 | పేజీలు : 12 | వెల-6










# మళ్లీ అంబేడ్కర్ విదేశీ విద్య

- ఎస్సీల పిల్లలకు అత్యున్నత విద్యే లక్ష్యం
- పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తా
- రాజకీయమంటే మభ్యపెట్టడంకాదు.. దారి చూపడమని పది నెలల్లో చూపాం
- ఒక్క కుటుంబాన్నైనా నాడు బాగు చేశారా?
- ఇంకా కుటుంబాలను నాశనం చేశారు
- వైసీపీ నాయకులపై చంద్రబాబు ధ్వజం
- పొన్నెకల్లులో 369 కుటుంబాల దత్తత
- కొత్త పనిముట్లు.. గ్యారేజీ

"మీ జీవితంలో కనీసం ఒక్క కుటుంబాన్నైనా బాగుచేశారా? ఇంకా చెప్పాలంటే కుటుంబాలను నాశనం చేశారు. అలాంటి మీరా రాజకీయాల గురించి మాట్లాడేది?" అంటూ వైసీపీ నేతలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ప్రబోధించిన 'పే బ్యాక్ టూ ద సొసైటీ' స్ఫూర్తితోనే పీ4 కార్యక్రమం రాష్ట్రంలో ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.102 కోట్లు విలువచేసే అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 369 బంగారు కుటుంబాలను (నిరుపేద కుటుంబాలను) ఆయన మార్గదర్శులుగా ముందుకు వచ్చిన ప్రముఖులకు దత్తత ఇచ్చారు.

-మిగతా 2లో



# జోరుగా 'జూదం'

- అపార్ట్‌మెంట్లు, అద్దె ఇళ్లు, హెూటళ్లు, లాడ్జీల్లో అడ్డాలు
- ఏడాదిలో 91 కేసులు, 593 మంది అరెస్టు

2లో

కమిషనరేట్ వ్యాప్తంగా 'పేకాట' జోరుగా నడుస్తున్నది. నిర్వాహకులకు కొందరి అండదండలు ఉన్నాయనే విమర్శలు వినవస్తున్నాయి. కమిషనరేట్ వ్యాప్తంగా పట్టణాలు, మండల కేంద్రాలతోపాటు గ్రామాల శివారు ప్రాంతాల్లోని నివాస గృహాల్లో గుట్టుచప్పుడు కాకుండా అద్దెకు అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్స్, ఇళ్లు తీసుకున్న కొందరు జూదగృహాలను నడుపుతున్నట్లు తెలుస్తోంది. పోలీస్‌కమిషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో 91 కేసులు నమోదుచేసి, 593 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పట్టుకున్న నగదు, సెల్‌ఫోన్‌లను కోర్టులో డిపాజిట్ చేశారు. జిల్లా కేంద్రంతోతోపాటు ద్వితీయశ్రేణి పట్టణాలు, మండల కేంద్రాల్లో, ప్రముఖ లాడ్జిలు, హెూటళ్లలో కూడా బడా బాబులు పేకాట ఆడుతున్నారు. లాడ్జిలు, హెూటళ్లలో పేకాట ఆడుతున్న జూదరులు పోలీసుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తనిఖీల్లో చిక్కకుండా తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది.ఫ అడ్డాల్లో సకల సౌకర్యాలు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కరీంనగర్‌కు పేకాట కోసం వందలాది మంది వస్తున్నట్లు సమాచారం. పేకాట అడ్డాల్లో నిర్వాహకులు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి భోజనం, మద్యం ఇతర వసతులు కల్పిస్తున్నట్లు సమాచారం. ఒక్కో ఆటకు వెయ్యి నుంచి 50 వేల వరకు జూదం నడుస్తున్నట్లు తెలిసింది. నగరశివారుల్లోని కోళ్ల ఫాంలు, మామిడితోటల్లో పలువురు పేకాట ఆడుతున్నారు. పోలీసులు తనిఖీలకు వచ్చిన సమయాల్లో దూరం నుంచే గమనించే అవకాశముండడంతో పేకాటరాయుళ్లు కూడా ఈ స్థావరాలు క్షేమంగా ఉంటాయని భావిస్తున్నారు. పోలీసులు ఇటీవల డ్రోన్ కెమెరాద్వారా పేకాట స్థావరాలను గుర్తించి దాడులు నిర్వహిస్తున్నారు. నగరశివారులోని రేకుర్తి తాళ్లలో, బొమ్మకల్ బైపాస్ రోడ్డు, ఫాంహౌస్‌లు, వాగుల తీరాన ఉన్న చెట్ల వద్ద పేకాట జోరుగా నడుస్తున్నట్లు సమాచారం.



# కసిరెడ్డి కోసం వేట

- కింగ్ పిన్ రాజ్ కసిరెడ్డి 'మద్యం సొమ్ము'తో సినిమాలు, ఆస్పత్రుల్లో పెట్టుబడులు
- మొత్తం కూపీ లాగుతున్న అధికారులు
- హైదరాబాద్‌లోని ఇళ్లు, కార్యాలయంలో సోదాలు
- భార్య డైరెక్టర్‌గా ఉన్న ఆస్పత్రి, అత్త ఇంట్లోనూ
- బంధువులు, స్నేహితుల ఇళ్లలోనూ..
- మొత్తం 15 చోట్ల
- 3 సార్లు విచారణకు సిట్ పిలుపు..
- సహకరించాలన్న కోర్టు
- కోర్టు సూచన, సిట్ నోటీసుల్ని లెక్క చేయని జగన్ బంధువు

2లో



# లిక్కర్ స్కామ్‌లో 'సిట్' దూకుడు

జగన్ పాలనలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఉచ్చు బిగిస్తోంది. ఈ క్రమంలో దూకుడు పెంచిన సిట్.. ఈ స్కామ్‌లో కింగ్ పిన్‌గా భావిస్తున్న జగన్ బంధువు.. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి(రాజ్ కసిరెడ్డి) కోసం విస్తృతంగా గాలిస్తోంది. ఈ కేసులో తవ్వేకొద్దీ సంచలన విషయాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వంలో మద్యం కుంభకోణంలో కోట్లాది రూపాయలు వసూలు చేసిన రాజ్ కసిరెడ్డి ఆ సొమ్మును సినిమాలు, ఆస్పత్రుల్లో పెట్టుబడులుగా పెట్టినట్టు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిర్ధారించారు. ఆయన అక్రమాలపై సిట్ అధికారులు మరింతగా కూపీ లాగుతున్నారు. లిక్కర్ స్కామ్ వెలికితీసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు హాజరుకాకుండా

## నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం: మంత్రి నాదెండ్ల వార్నింగ్

- ఎన్టీఆర్ జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన
- రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి
- నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని, ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించని, రైతులకు నష్టం కలిగించే








## అనుమతి లేకుంటే చర్యలు

- బాణసంచా తయారీ కేంద్రాలకు మంత్రి అనిత హెచ్చరిక
- మరణించిన వారి కుటుంబాలకు 17 లక్షలు,గాయపడిన వారికి 1.5 లక్షలు నష్టపరిహారం

'రాష్ట్రవ్యాప్తంగా అనధికార బాణసంచా తయారీ కేంద్రాలను గుర్తించి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతులున్నా భద్రతా చర్యలు పాటించకుంటే సహించేది లేదు' అని హెూంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. సోమవారం అనకాపల్లిలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'అనకాపల్లి జిల్లాలో లైసెన్స్‌లు ఉన్నవి, లేనివి... కలిపి మొత్తం 40 వరకు బాణసంచా కేంద్రాలు నడుస్తున్నాయి. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరం. ఈ సంఘటనపై ఇప్పటికే విచారణ మొదలైంది. లక్ష్మీ గణేశ్ ఫైర్‌వర్క్స్ నిర్వాహకులు ఇద్దరిపై (ఏ1, ఏ2) కేసు నమోదు చేశాం.

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట... చంద్రబాబుపై షర్మిల విమర్శలు

- ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన
- మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం
- అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న
- గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో ఏం చేశారో చెప్పాలని నిలదీత



## మళ్లీ అంబేడ్కర్ విదేశీ విద్య

ఈ కార్యక్రమంలో తొలుత ఆయన అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా విదేశాల్లో చదువుకుని ఉన్నత ఉద్యోగాలు పొందిన అనిల్, కొరివి రత్నలతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వీరిలో రత్నలత ఆస్ట్రేలియాలో నెట్‌వర్క్ ఇంజనీర్‌గా, అనిల్ కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమానికి నేను పిలుపునిచ్చిన సమయంలో విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎందరో రాష్ట్రంలో స్కూళ్లు కట్టించారు. ఆ విద్యావకాశాలను అందుకుని అనిల్, రత్నలత వంటి అనేక మంది జీవితాలు మార్చుకున్నారు. మనం ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల చొప్పున వారి చదువులకు సహాయం చేశాం. వారు ఇప్పుడు ఏడాదికి రూ.60 లక్షలు చొప్పున సంపాదిస్తున్నారు. ఒకటి, రెండు కుటుంబాలను వారు కూడా దత్తత తీసుకోవడం బాగుంటుంది" అని చంద్రబాబు సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**అర్థం చేసుకుంటే బంగారు భవిష్యత్తు** "పేదరికం లేని సమాజానికి శ్రీకారం చుట్టా. ఆ సంకల్పాన్ని సాధించి తీరుతా. అర్థం చేసుకుంటే అందరికీ బంగారు భవిష్యత్తే.. 2004, 2019లాగా ఆలోచిస్తే..నాకు వైకుంఠపాళే. మళ్లీ మొదటికి వస్తుంది. తిరిగి పునర్నిర్మించుకోవాలి. 2019-24 మధ్య కాలాన్ని చూశారు. అంతటి అరాచకాన్ని ఎప్పుడూ చూసి ఉండరు. ఇప్పుడు తిరిగి రాజధానిని ప్రపంచం మొత్తం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి, రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత అయిన అంబేడ్కర్ జయంతి రోజున పీ-4 కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది. అణగారిన, పేద కుటుంబంలో పుట్టిన అంబేడ్కర్ చదువుకోవడానికి బరోడా మహారాజు సహాయం చేశారు. ఆ విధంగా సహాయం చేయబట్టే బరోడా మహారాజు చరిత్రలో నిలిచిపోయారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌ను బ్రాహ్మణ కుటుంబం ఆదుకోబట్టే ఆయన అంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నారు. పేదరికం లేని సమాజ సమాజ సాధన కోసం నేను సంకల్పం తీసుకున్నాను. అదే పీ-4 కార్యక్రమం."

**ఎస్సీల పిల్లలకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు** "గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యదుతేంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్ఆర్ఎం, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళు ఏర్పాటు చేస్తాం."

**రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి కట్టాం** "రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నాలాంటి వారు కూడా బయటకురాలేని పరిస్థితి. ఇప్పుడు మన పాలనలో స్వర?యుగం రానుంది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతోనే జనసేన, బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్లాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచాం. ఆవిరావేం నుంచీ కుల వివక్షపై టీడీపీ యుద్ధం చేసింది. జీవో నం..694 ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయుల్లో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అంబేడ్కర్‌కు భారతరత్న వచ్చింది. నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడే ఎస్సీ వర్గానికి చెందిన కే.ఎల్.నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం."

**ఆద్యంతం ఉత్సాహభరితం!**

**సీఎం సరదా ప్రసంగం** గుంటూరుజిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. మూడున్నర గంటలపాటు సాగిన సభలో సభికులకు విసుగురాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపన్యాసం సాగింది. సభికుల్లో ఉత్సాహాన్ని నింపుతూ మొదలైన ఉపన్యాసం ఎన్నోరకాల భావోద్వేగాలకు వేదికైంది. చంద్రబాబు యువతలో జోష్ నింపుతూనే, వారికి బాధ్యత గుర్తుచేశారు. తమ తప్పులను సైతం నవ్వుతూనే అంగీకరిస్తూ, వైసీపీ అబద్ధపు ప్రచారాలతో అందరం మోసపోయామని వ్యాఖ్యానించారు.

**దేవుళ్లపై దాడులుచేసిన వారికి ఇంత భక్తి ఎక్కడిది?** "దేవుళ్లపై దాడులు చేసిన వారికి వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి ఎక్కడి నుంచి వచ్చింది.? తిరుమల గోశాలలో ఆవులు చనిపోయాయని అబద్ధాలు చెబుతున్నారు. తిరుమలకు వెళ్లినప్పుడు సంప్రదాయాలు పాటించని వారు కూడా దేవుళ్ల గురించి మాట్లాడటమా? గతంలోనూ అంతే... అసలు పింక్ డైమండ్ లేకపోయినా మా ఇంట్లో ఉందని చెప్పి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. నేను రూ.100 కోట్లకు పరువునష్టం దావా వేస్తే అధికారంలోకి వచ్చాక అసలు పింక్ డైమండ్ లేదని కోర్టులో కేసు వెనక్కి తీసుకున్నారు. వివేకా హత్యలో సాక్ష్యాలు తారుమారు చేయడంతోపాటు సాక్షులను కూడా చంపేస్తున్నారు. ఇప్పటికే ఆరుగురు సాక్షులు చనిపోయారు. నేను కూడా గొడ్డలిపోటును గుండెపోటుగా నమ్మి ఒకసారి మోసపోయా. మాటలు చెప్పడం సులభం. మంచి పనులకు నలుగురిని ఒప్పించడం, పేదలకు దారి చూపడం సులువు కాదు" అని చంద్రబాబు అన్నారు.

**మా ఉన్నతికి చంద్రబాబే కారణం** "మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన నేను 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని దరఖాస్తు పెడితే నా విదేశీ చదువుల కోసం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందింది. నాడు సీఎం చంద్రబాబు ఆర్థిక సాయం చేయబట్టే నేను ఈ స్థాయిలో ఉన్నా"నని ఆస్ట్రేలియాలో నెట్‌వర్క్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రత్నలత తెలిపారు. చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటానని రత్నలత తండ్రి చెప్పారు. కెనడాలో ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానని అనిల్ తెలిపారు. "మాది గుంటూరు జిల్లా తెనాలి. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. తెలుగుమీడియంలో చదివాను. అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం నాటి సీఎం చంద్రబాబు కల్పించారు." అని కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న అనిల్ తెలిపారు.

# కసిరెడ్డి కోసం వేట

ఆయన తప్పించుకుంటున్నారు. సిట్ అధికారులు దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సోమవారం హైదరాబాద్‌లోని రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఆయన ఇళ్లు, కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. అదేవిధంగా కసిరెడ్డి బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ మొత్తం 15 చోట్ల సోదాలు చేసినట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఏక్తా హైట్స్‌లో సోదాలు నిర్వహించారు. కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న రాయదుర్గంలోని అరేటి ఆస్పత్రిలో, అలాగే ఆయన అత్త ఇంట్లో సోదాలు చేసినట్టు సమాచారం. కసిరెడ్డి సన్నిహితుడు అవినాశ్ రెడ్డి ఇల్లు, శంకర్‌పల్లి మహారాజ్‌పేటలో అనినాశ్‌రెడ్డి అత్త ఇల్లు, రంగారెడ్డి జిల్లా శ్రీశ్రీ అపార్ట్‌మెంట్స్, మంచిరేవులలో కసిరెడ్డి సన్నిహితుడు ఉపేంద్ర రెడ్డి ఇంట్లో కూడా సోదాలు చేసినట్టు తెలిసింది. మంగళవారం కూడా సిట్ అధికారులు సోదాలు కొనసాగించనున్నారు.

**నోటీసులు ఇచ్చినా..** వాస్తవానికి కసిరెడ్డిని మార్చి చివరి వారం, ఏప్రిల్ మొదటి వారంలో విచారణకు హాజరుకావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఆయన దుమ్మా కొట్టారు. ఈ క్రమంలో కోర్టు ఆదేశించాక మరోమారు ఈ నెల 9న విచారణకు రావాలని 5వ తేదీనే నోటీసు ఇచ్చారు. అయితే, తొలి రెండు నోటీసులకు.. కారణం చెబితేనే వస్తానని కసిరెడ్డి భీష్మించారు. అంతేకాదు, ఆ వెంటనే కోర్టును ఆశ్రయించారు. సిట్ చట్టబద్ధతను ప్రశ్నించారు. దీనిపై జరిగిన విచారణ అనంతరం.. సిట్‌కు చట్టబద్ధత ఉందని, విచారణకు సహకరించాలని కోర్టు తేల్చి చెప్పింది. దీంతో పోలీసులు ఈ నెల 5న మరోసారి నోటీసు ఇచ్చారు. 9న విచారణకు రావాలని కోరారు. అయితే, హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసిన కసిరెడ్డి.. విచారణకు దుమ్మా కొట్టారు. ఫోన్లు స్విచ్చాఫ్ చేసుకున్నారు.

**కర్త-కర్మ-క్రియ!** రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో మాజీ సీఎం జగన్‌కు కర్త, కర్మ, క్రియ అయిన రాజ్ కసిరెడ్డి పాత్రపై కీలక సమాచారాన్ని సేకరించిన సిట్ ఆయన్ను ప్రశ్నిస్తే కేసు కొలిక్కి వస్తుందని భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించారని అంచనా వేశారు. మద్యం తయారీదారుల నుంచి ప్రతి నెలా రూ.60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి సుమారు రూ.3 వేల కోట్ల వరకు తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు చేర్చినట్లు ఆరోపణలున్నాయి. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించి వైసీపీ ప్రభుత్వంలో పెద్దరెడ్డిగా పేరు న్న నాయకుడితో కలిసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటు చేసుకుని దందా నిర్వహించినట్లు ఆధారాలు లభించాయి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవహారం తాడేపల్లి వరకు వెళ్తుందని భా వించి కొం దరు పెద్దలు కసిరెడ్డిని తప్పించినట్టు సిట్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

# జోరుగా 'జూదం'

వేసవి కాలంలో పేకాట మరింత జోరందుకున్నది. గతంలో నగరశివారులోని ఒక బార్‌లో యదేఛగా జూదం ఆడుతున్నట్లు సమాచారంతో అప్పటి సీపీ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయించారు. అనంతరం ఆ బార్‌లో సీసీ కెమెరాలు బిగించి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అనుసంధానం చేశారు.

**ఫ ఆస్తులు కోల్పోయి.. అప్పుల పాలవుతున్నా..** జూదం ఒక వ్యసనంగా మారిన కొందరు పేకాట ఆడుతూ తమ ఆస్తులను కోల్పోతున్నారు. దీంతో దివాళాతీసి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. గతంలో కరీంనగర్‌కు చెందిన ఒక వ్యాపారి పేకాట కోసం పలువురి వద్ద దాదాపు 30 లక్షలు అప్పు చేశాడు. ఈ అప్పులు చెల్లించలేని పరిస్థితిలో హైదరాబాద్‌లోని ఒక లాడ్జిలో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కరీంనగర్‌కు చెందిన మరొక వ్యాపారి జూదం వ్యసనంగా మారి తన వ్యాపారంపై దృష్టిపెట్టలేక నష్టాలు రావడంతో కొంతకాలం క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరానికి చెందిన పలువురు మధ్య తరగతికి చెందిన వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు ఎవరిస్థాయిలో వారు పేకాట వ్యసనపరులుగా మారి ఆస్తులను తెగనమ్ముకుంటూ దివాళా తీస్తున్నారు. ఈ పేకాట వ్యసనం నుంచి దూరం చేసేందుకు పోలీసులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఫ గోవా, శ్రీలంక టూర్‌లు.** పెద్ద స్థాయిలో పేకాట ఆడేవారు ఒక గ్రూపుగా ఏర్పడి శ్రీలంక, గోవా, మలేషియా వంటి ఇతర దేశాలకు వెళ్లి అక్కడ జూదం ఆడుతున్నారు. కొన్ని దేశాల్లో జూదం చట్టబద్ధం కావడంతో ఇక్కడి జూదరులు అక్కడికి వెళ్లి ఆడుతున్నారు. పైగా విదేశాల్లో పేకాటకు వెళ్లేవారికి అక్కడి నిర్వాహకులు విమానచార్జిలతోపాటు భోజనం, మద్యం, బస తదితర ఉచిత సౌకర్యాలను కల్పిస్తూ ఆకర్శిస్తున్నారు. లక్ష నుంచి మూడు లక్షల వరకు గ్రేడ్‌లవారీగా డబ్బులు డిపాజిట్ చేసుకుని అదే స్థాయిలో సకల సౌకర్యాలు కల్పిస్తుండటంతో జూదరులు గోవాతోపాటు, విదేశాలకు క్యూకడుతున్నారు. ఇలా నెలకు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి.

మరో వైపున ఆన్‌లైన్ రమ్మీ ఆటను స్మార్ట్ ఫోన్లలో ఆడుతున్నారు. ఇటీవల జిల్లాలో ఆన్‌లైన్ రమ్మీ, ఇతర గేమింగ్ యాప్‌లలో పెద్ద ఎత్తున డబ్బులు పోగొట్టుకుని ముగ్గురు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చేతిలో స్మార్ట్‌ఫోన్, బ్యాంక్ బాలెన్స్ ఉంటే చాలు ఆన్‌లైన్‌లో రమ్మీ గేమ్ గుట్టుచప్పుడు కాకుండా ఆడేయొచ్చు. ఆన్‌లైన్ గేమ్ రమ్మీ ఆటలో డబ్బులు నష్టపోవడం తప్ప సంపాదించిన దాఖలాలు అతి తక్కువ. అయినా జూదానికి బానిసగా మారినవారు డబ్బులు వస్తాయనే ఆశతో బంధువులు, స్నేహితుల వద్ద అప్పులుచేసి ఆడుతూ లక్షలు నష్టపోతున్నారు. స్తోమతకు మించి అప్పులు కావటంతో తీర్చేదారిలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

## వర్షానికి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలి:

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు .



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 పల్లె వెలుగు ఏటురునాగారం మండల పరిధిలో నిన్న సాయంత్రం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 1000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే తీర చేతికందే సమయానికి కురిసిన అతి భారీ వర్షానికి వరి పంట నష్టపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు పంట నష్టపోయిన రైతులకు వెంటనే తక్షణ సహాయం కింద ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా గారు, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , పోరిక గోవింద నాయక్, తాడూరి రఘు, తక్కల్లపెల్లి మోహన్, గోవిందరావుపేట మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష?, వావిలాల ముత్తయ్య, రైతులు ఎస్.కె హస్సేన్, బాలయ్య, ఎండి అబ్బార్, కొండగుర్ల ముత్తయ్య, హరిబాబు, ఇస్మాయిల్, అజార్, బండి లక్ష్మి, కొప్పుల వెంకట్రావు, తదితరులు పాల్గొనడం జరిగింది

## నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం: మంత్రి నాదెండ్ల వార్నింగ్

మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని గొల్లపూడి మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కలెక్టర్ ఎస్. లక్ష్మీశ, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష?ప్రసాద్‌తో కలిసి నేడు పరిశీలించారు. అనంతరం రాయనపాడు, పైడూరుపాడు ప్రాంతాల్లో పర్యటించి, ధాన్యం రాశులను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా పలువురు రైతులు మంత్రి ఎదుట తమ ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం నిర?యించిన మద్దతు ధరకు మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, తరుగు పేరుతో అధికంగా కోతలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకే తాను పర్యటిస్తున్నట్లు మంత్రి రైతులకు తెలిపారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, "నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ-ట్యాగ్ చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా అయినా ధాన్యం సేకరిస్తాం" అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లర్లకు చెల్లించాల్సిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా తమ కూటమి ప్రభుత్వం చెల్లించిందని, మిల్లర్లకు అండగా నిలిచినప్పుడు వారు కూడా రైతులకు సహకరించాలని సూచించారు. ఎన్టీఆర్, కృషా? జిల్లాల్లో ఎంత ధాన్యం పండినా, లక్ష మెట్రిక్ టన్నులు అయినా, రెండు లక్షల మెట్రిక్ టన్నులు అయినా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఆందోళనకు గురై తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వానికి మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని, ట్రక్ షీట్ జనరేట్ అయిన 24 గంటల్లోపే ధాన్యం కొనుగోలు సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ఆయన భరోసా కల్పించారు. ఎన్టీఆర్ జిల్లాలో బుడమేరు వరదల కారణంగా దాళ్వా పంట ఆలస్యమైనందున, ఖరీఫ్‌లో నమోదైన ఈ-పంటను రబీకి మార్చేలా వెసులుబాటు కల్పించాలని ఎమ్మెల్యే వసంత కృష?ప్రసాద్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే అధికారులను ఆదేశించి, ఆ వెసులుబాటు కల్పించినట్లు మంత్రి తెలిపారు.

## డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించిన వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి.

### వెంకటాపూర్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14( పల్లె వెలుగు ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జన్మదిన వేడుకలను వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి గారు,మాజీ జెడ్పిటిసి జై రుద్రమదేవి అశోక్ వచ్చి పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %రాజూ% చైర్మన్ ఎర్రబెల్లి గోపాలరావు మాజీ సర్పంచులు గట్టు కుమార్ జ్ఞానేందర్ సామర్ల రాజమౌళి మాజీ ఎంపిటిసిలు జనగామ రవీందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీను సీనియర్ నాయకులు తాండ రమేష్ పెరుక కోటేశ్వరరావు అన్నా రవి జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి.

**దళిత పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి.. అని గుర్తిండిపోయేలా చట్టం చేశారు**

**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి...**

**అంటరానితనాన్ని రూపుమాపిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.....**

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 14 ( పల్లె వెలుగు )

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. ప్రపంచ మేధావి బహుముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్ లో జరిగిన



సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందుపరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు.

తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంధాల చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కి పువ్వుల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెలేరే అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్ , జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి, చుంచు రవి, మహేష్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు, తెలంగాణ నిరుపేదల సంక్షేమ సొసైటీ నాయకులు కొట్టేపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యాము ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ, చిందు హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు హైమద్ పాషా, సిపిఐ నాయకులు జంపాల రవీందర్, సారంగపాణి రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, బీసీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,అంబేద్కర్ వాదులు వివిధ పాల్గొన్నారు.

## పట్లూర్ బేస్ కోహీర్ పట్టణంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



పల్లె వెలుగు /జహీరాబాద్ : డా.బిఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని పట్లూర్ బేస్ కోహీర్ పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం డా??బాబా సాహెబ్ అంబెద్కర్ జయంతి గురించి దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ..మా పట్లూర్ బేస్ కోహీర్ పట్టణంలో మొట్టమొదటి సారిగా అంబేద్కర్ జయంతి జరుపుకొన్నందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలియచేశారు.అంబేద్కర్ గారు ఆర్థికవేత్త రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ రూపకర్త మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి కోహీర్ పట్టణంలో పూలమాలవేసి నివాళులర్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.యావత్ భారత్ మొత్తం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను సాధించాలని ఈ సందరరేగా కోరుకున్నారు.ఈకార్యక్రమంలో బాల్ రాజ్, లక్ష్మయ్య,నర్సింలు,జగదీష్, దేవయ్య,ధనరాజ్ , సందీప్,చందు,మల్లేష్, అరుణ్, శీను, సంగస్థులు మరియు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### -మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 .పల్లె వెలుగు ):పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలో ఏర్పాటైన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, రాష్ట్ర ద ృశ్యకళల మాజీ డైరెక్టర్ సునీత అమ ృతరాజ్, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నేతలు దళిత సంఘాల నేతలు విద్యార్థి యువజన సంఘాల నేతలు హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి సూార్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులకు, భవిష్యత్ తరాలకు వారు అందించిన త్యాగ ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి డా. అంబేద్కర్ గొప్పతనం వల్ల భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశాల సరసన ఒకటిగా నిలిచిందన్నారు. దేశం లో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు, సమ సమాజ స్థాపనకు, రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఒకతాటిపై నిలిపి ముందుకు నడిపించిన మేధావి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలన్నీ కూడా అందరితో సమానమే అని చాటి చెప్పిన దార్శనికుడన్నారు. ఆయన చూపిన బాటలో మార్గ నిర్దేశకత్వంలో ప్రతి ఒక్కరు పయనిద్దామని పిలుపునిచ్చారు. భావితరాలకు వారు అందించిన త్యాగఫలాలను అందించేందుకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలన్నారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూార్తితో విజయవాడలో అతిపెద్ద సామాజిక న్యాయ విగ్రహాన్ని నిర్మించి ప్రజలందరికీ ఆయన యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని చాటి చెప్పారని తెలిపారు. అలాగే కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేసి ఆయనకు నిజమైన నివాళి అందించారన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటల్లోనే కాక చేతల్లో చూపిన నాయకుడని కొనియాడారు.



నంద్యాల పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు ఒక నిర?యానికి రావడానికి స్వాగతిస్తున్నామని, నూతన విగ్రహ ఏర్పాటుకు తన వంతు క ృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేకంగా నంద్యాల ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వ ృశ్చికలల డైరెక్టర్ సునీత అమ ృతరాజ్, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమ ృతరాజ్, వైసిపి నాయకులు కారు రవికుమార్, ఆంజనేయులు, రవికుమార్, మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134 జయంతి



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 .పల్లె వెలుగు ):రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆదేశానుసారం నంద్యాల ఒకటవ పట్టణ అధ్యక్షుడు ఇనుగూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారతరత్న ,రాజ్యాంగం ద్వారా సమానత, న్యాయం మరియు సామరస్యాలను సాధించడానికి, మన హక్కుల కోసం పోరాడడానికి ధైర్యాన్ని, స్ఫూర్తిని అందించిన అణగారినవర్గాల ప్రజల ఆశాజ్యోతి డా. భీమ్‌రావ్ అంబేద్కర్ 134 జయంతి సందరరేగా వారికి నివాళులు అర్పించడమైనది.ఈ కార్యక్రమానికి నంద్యాల పట్టణ మాజీ అధ్యక్షుడు కశెట్టి చంద్ర శేఖర్, గాండ్ల ఈశ్వర్, చల్లా మధు, బాల ముని, మహిళా మోర్చా అరుణ పాల్గొన్నారు.

## ఘనంగా 11వ బెటాలియన్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 14 మండలంలోని 11వ పోలీస్ బెటాలియన్ భాకరాపేట నందు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరమేుగా కమాండెంట్ కె ఆనంద రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళుల అర్పించారు, కమాండెంట్ మాట్లాడుతూ డా. బాసాహెబ్ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, ఇతను దళితుల పై అంటరానితనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో క ృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం క ృషి చేశారు. 1990 లో భారత ప్రభుత్వం అత్యున్నత భారత రత్న పురస్కారాన్ని ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష క ృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి" గా జరుపుకుంటారు. ఆయన జీవితం సూార్తిదాయకం, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కమాండెంట్ డి నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ పి.యెన్.డి. ప్రసాద్ , అసిస్టెంట్ కమాండెంట్/ డిఎస్పీ కె వెంకట రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ బి వెంకట శివుడు , ఆర్ ఐ లు , ఆర్ ఎస్ ఐ లు , ఏ ఆర్ ఎస్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# గోమరణాలపై అసత్య ప్రచారం తగదు



### -కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర
### -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . పల్లె వెలుగు ):ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానంపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందరరేగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని చెప్పారు. ప్రజల్లో అలజడి స ృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఫరూక్ అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. గోశాలలోని ఆవులు వ ృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మ ృత్యువాత పడుతుంటాయని ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని వివరించారు. కరుణాకరరెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో అని.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతోందని చెప్పారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదని, ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా? అని అన్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా? కరుణాకరరెడ్డి కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకరరెడ్డి అవినీతి, అక్రమాలతో టీటీడీ ఖజానాను దారిమళ్ళించి కమిషన్లు కొట్టేశారని, తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొండలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా? అని దుయ్యబట్టారు. చేసిన తప్పుడు పనులకు విధుల దూరం అయిన హరనాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టీటీడీ పై తప్పుడు ప్రచారాలు చేస్తారా? మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు పోలీసులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు

## మిల్టన్ గ్రామర్ హై స్కూల్ నందు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



ఆదోని ప్రతినిధి, ఏప్రిల్ 14,పల్లె వెలుగు స్థానిక మిల్టన్ గ్రామర్ హై స్కూల్ నందు బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన%శీ% ఘనంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ హెచ్ రమేష్ బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తూ.... సామాజిక న్యాయానికి దళితులకు సహధికారికత కల్పనకు నిత్యం సేవ చేసిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు, రాజ్యాంగం ద్వారా పౌరులందరికీ సమానత్వం గౌరవం కల్పించేందుకు డాక్టర్ అంబేద్కర్ ఒక దారి చూపించారని తెలిపారు. ఇప్పుడు ప్రపంచ దేశాల్లో భారతదేశం గొప్ప స్థాయిలో ఉందంటే కచ్చితంగా అంబేద్కర్ యొక్క క ృషి అని ఈ సందరరేగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగస్వామి గారు మాట్లాడుతూ దేశంలో స్వేఛ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రత్వత్వం కాపాడడానికి ఎనలేని సేవ చేశారని తెలిపారు. అంబేద్కర్ సేవలు దేశానికి ఏ నాటికి కైనా ఉపయోగమని ఆయన తెలిపారు. దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసినటువంటి సేవలు చిరస్మరణీయమని ఈ సందరరేగా తెలియజేశారు. అంతేకాకుండా రాజకీయ నిరంకుశత్వం కన్నా సామాజిక నిరంకుశత్వం దారుణమైనదని తెలిపారు, అందుకే ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించే మనిషి కన్నా సంఘ క్రూరత్వాన్ని ఎదుర్కొనే సంస్కర్తకి ఎక్కువ ధైర్యం ఉండాలని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటేష్ గారు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని తెలిపారు, ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేడం సుశీల, లావణ్య జైసింహ ఇబ్రహీం ఉమర్ మొదలగు ఉ పాధ్యాయులు పాల్గొని అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబ్కేదర్

### -మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 .పల్లె వెలుగు):దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కొనియాడారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా బొమ్మలసత్రం లో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన క ృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన క ృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిరవించిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర?యించుకున్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహనీయుడు అంబేద్కర్ అని మంత్రి ఫరూక్ తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ...1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారత రత్నను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 1891 ఏప్రిల్ 14 న జన్మించిన అంబేద్కర్ 1956 డిసెంబరు 6 న కన్నుమూశారన్నారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట సూార్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు క ృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన కారణంగానే



భారతదేశం సురక్షితమైన పాలకుల చేతిలో ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు... సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి, పీ-4 కు శ్రీకారం చుట్టారని మంత్రి ఫరూక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ , మున్సిపల్ కమిషనర్ , ప్రభుత్వ అధికారులు , ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , దళిత సంఘాల నాయకులు , ప్రజా సంఘాల నాయకులు , తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . పల్లె వెలుగు ):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నంద్యాల జిల్లా తరుపున నంద్యాల డిపో నందు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలు డిపో మేనేజర్ వి.గంగాధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సుకుమార్ ( రాఫా హాస్పిటల్ చైల్డ్ స్పెషలిస్ట్ ) ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో యూనియన్ నాయకులు ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జన్మదిన వేడుకలు...

పల్లె వెలుగు ) గడివేముల మండల పరిధిలోని బిలుకల గూడూరు గ్రామంలో సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత రాజనీతి కోవిదుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందరరేగా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వేఛ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం మేలు కలయిక మన అంబేద్కర్ గారిని రాజ్యాంగంలోని హక్కులే పునాదులని అన్ని మతాలు కులాల మధ్య సమానత్వం ఉండాలని కోట్లాది ప్రజల దళిత బడుగు బలహీన వర్గాలకు ఆశయాలను వారి యొక్క హక్కులను కాపాడాలనేదే అంబేద్కర్ గారి ఆశయమని తెలిపారు, జనసేన పార్టీ కార్యకర్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 జయంతి సందరరేగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు టిడిపి నాయకులు వలి భాష, రఫిక్, ఫరూక్,నారాయణ, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎండ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు : డాక్టర్ హనీఫ్



పల్లె వెలుగు ఏప్రిల్ 14 డోన్ ఎండాకాలంలో మన బాడీ డీహైడ్రేట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి మన వెంట తప్పకుండా ఒక వాటర్ బాటిల్ వెంట పెట్టుకోవాలి. మూడు నుంచి నాలుగు లీటర్ల వరకు నీటిని తీసుకోవాలి. తద్వారా ఎండకి బాడి డీహై గ్రేట్ అవకుండా నీరసంగా ఉన్నట్లు అయితే మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తీసుకోవడం ఉత్తమం. వీటితోపాటు రోజుకు రెండు లేదా మూడుసార్లు స్నానం చేయాలి. దానివలన చర్మంపై ఎండకి వచ్చే చెమట వల్ల కలిగే స్కిన్ ఎలర్జీలు, చెమటకాయలు, దురద వంటివి దూరం పెట్టే అవకాశం ఉంటుంది. ఉదయం 10 గంటలలోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బయట పనులు చక్కబెట్టుకోవడం ఉత్తమం. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే చేతిలో గొడుగు, వాటర్ బాటిల్ మర్చిపోకుండా తీసుకెళ్లాలి. వీలైనంత మట్టుకు కాటన్ దుస్తులుగా ధరించాలి, లైట్ కలర్స్ లూస్ గా ఉండే దుస్తులు అయితే మరింత మంచిది. పండ్లు, పండ్ల రసాలు తీసుకోవడం వలన బడికి శక్తి చేకూరుస్తుంది. తద్వారా నీరసంగా లేకుండా ఉత్సాహంగా ఉంటుంది. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ ని వీలైనంతవరకు అవాయిడ్ చేయడం మంచిది.కూల్డ్రింక్స్ తీసుకో కూడదు కారం ఎక్కువగా ఉండే పచ్చళ్ళు, మటన్, చికెన్ బిర్యానీలు, శరీరానికి వేడి చేసే మసాలా దినుసులు వేపుడు పదార్థాలకు దూరంగా ఉండాలి.

## నగరపాలక సంస్థలో భారతరత్న డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి ఘన నివాళి.



తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్ర పటానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన క ృషి అపూర్వమైనవి అన్నారు. ప్రతిభ ఉంటే అందరిలో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చు అనేందుకు అంబేద్కర్ నిదర్శనమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని సమానత్వం, న్యాయం, సౌభ్రాత ృత్వం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చిరస్మరణీయుల బాటలో నేటి తరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డిసిపి మహా పాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఉన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి. 134 జయంతి వేడుకలు.



పల్లె వెలుగు గడివేముల. గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో శ్రీ డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగావారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఎర్రోళ్ల సామాన్న మాట్లాడుతూ మన భారతదేశం లో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు. మన దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై పూర్తి స్థాయి లో అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని కోరారు. గ్రామ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్థాయి లో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెల్సుకోవడం వల్ల తప్పు ఏదో మంచి ఏదో తెలుస్తుందని తప్పులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెల్సుకోవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందని తెలిపారు.

మన రాజ్యంగ గ్రంథంలోని అన్ని విషయాలు తెల్సుకొని దేశాన్ని ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారుమరియు అతిథులు జి వెంకటరమణ, కే. కాంతారావు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారులి శ్రీ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891 జన్మించారు. "బాబాసాహెబ్" అని ప్రసిద్ధి పొందారు. ధర్మశాస్త్రపండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నాయకుడు, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు. వృత్తి రీత్యా న్యాయవాది. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ కి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ‘ భారతరత్న ‘ అవార్డును భారత ప్రభుత్వం



యివ్వడం అత్యంత అభినందనీయం. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశారు. ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడివేముల హెడ్ కానిస్టేబుల్ రామలింగారెడ్డి.వై. శేఖర్,అంకగళ్ల చిన్న(వెంకట్),మాజీ సర్పంచ్ మనోహర్ రాజు, రమేష్, లీవి కుమార్, ప్రవీణ్ కుమార్, పెసల దామోదర్, అంకగల్ల శ్రీనివాసులు,గుండన్న, బజారు గళ్ళ సుబ్బయ్య, గరటయ్య,రాజేష్, పిల్లలు పెద్దలు పాల్గున్నారు..

## దేశనాయకులలో అగ్రగామి అంబేద్కర్



మంత్రాలయం ఏప్రిల్ 14 ( పల్లె వెలుగు ప్రతినిధి) భీంరావ్ రాంజీ అంబేద్కర్ (1891 ఏప్రిల్ 14 – 1956 డిసెంబరు 6) ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మరియు సంఘ సంస్కర్త. ఆయనను బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూడా పిలుస్తారు. ఆయన భారతదేశ రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించాడు మరియు దళితుల హక్కుల కోసం పోరాడాడు.

**అంబేద్కర్ జీవిత చరిత్ర:**

**జననం:** 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మహూ గ్రామంలో జన్మించారు.

**కుల వివక్ష:** ఆయన అంటరాని కులంలో జన్మించారు, అందువల్ల బాల్యం నుండి తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నారు.

**విద్య:** తన అదుతేమైన విద్యాభ్యాసంతో అతను అనేక సవాళ్లను అధిగమించాడు.

**న్యాయవాది, ఆర్థికవేత్త:** అతను న్యాయవాది, ఆర్థికవేత్త మరియు రాజకీయ నాయకుడుగా తనను తాను నిరూపించుకున్నాడు.

**రాజ్యాంగ రూపకర్త:** భారతదేశ రాజ్యాంగ సభకు అధ్యక్షత వహించి రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు.

**దళితుల హక్కుల కోసం పోరాటం:** దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం నిరంతరం పోరాడాడు.

**సంఘ సంస్కర్త:** అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాడు.

**మరణం:** 1956 డిసెంబర్ 6న మరణించాడు.

**భారత రాజ్యాంగ పితామహుడు:** అంబేద్కర్ను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారు.

**భారతరత్న:** 1990లో మరణానంతరం భారత ప్రభుత్వం అంబేద్కర్కు అత్యున్నత పురస్కారం అయిన భారత రత్నను ప్రదానం చేసింది.

# నవభారత నిర్మాత...డా.బి.ఆర్.అంబేద్కర్

### జోహార్లర్పించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కలెక్టరేట్ లో ఘనంగా 134వ జయంతి ఉత్సవ వేడుకలు

కడప చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 14: పల్లె వెలుగు నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభివరి?ంచారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని డా. బి.ఆర్. అంబెద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, జేసీ అదితి సింగ్, ఇంచార్జి డీఆర్వో శ్రీనివాసులు, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ 134వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.లి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేశ్, జేసీ అదితిసింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపర మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న మహనీయల గురించి ఎన్ని రోజులు ప్రశంశించుకున్నా తరగనిది డా.బి.ఆర్.అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అన్నారు. ప్రతి పౌరుడు.. దేశం పట్ల వారి బాధ్యతలను ఎప్పుడూ కూడా మరువరాదన్నారు. యావత్ ప్రపంచదేశాలు భారత రాజ్యాంగన్ని గౌరవిస్తున్నాయంటే అంబేద్కర్ గారి రాజ్యాంగ రచనా నైపుణ్యం ఎంతటిదో అర్థమవుతోందన్నారు.




కులమతాలకు అతీతంగా ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని గౌరవ ప్రదంగా అనుసరిస్తున్నామని, అంత గొప్ప స్ఫూర్తి దాతకు ప్రతి ఒక్కరం ఎళీళీణపడి ఉన్నామని అన్నారు. డా. అంబెద్కర్ గారి స్ఫూర్తితో నడుస్తున్న రాజ్యాంగ వ్యవస్థలో ప్రస్తుతం మన దేశం ప్రపంచ ఏకానమీలో 5వ స్థానంలో ఉన్నందుకు గర్వాంగా వుందన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉందని... విద్యను సద్వినియోగం చేసుకుని, వివేకం పెంచుకుంటే.. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరో అంబెద్కర్ గా ఎదగగలరన్నారు. జిల్లాలో పునరుద్దరణలో ఉన్న అంబెద్కర్ భవన్ త్వరలో నిర్వహణలోకి తీసుకురానున్నామన్నారు. అలాగే.. ఎస్సి కార్పొరేషన్ పరిధిలోని దళిత భూముల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత మూర్తి అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్. అంబెద్కర్ అని, నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అని వారు గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి.. 26 నవంబర్ 1949న జాతికి/దేశానికి అంకితం చేసి.. ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగిందన్న విషయాన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ హోదాల్లో ఎన్నో సేవలు అందించిన ఆయన సేవలు.. యావత్ ప్రపంచానికి స్ఫూర్తి దాయకం అని.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతీ, మైనారిటీ, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ.. చదువు అనేది ప్రగతికి ప్రధాన మెట్టు.. అన్ని వర్గాల వారికీ అవసరమైన అవసరాలను, హక్కులను పొందుపరిచిన రచించిన రాజ్యాంగ గ్రంథం.. భవిస్యతరాలకు కూడా మార్గదర్శం అని గుర్తు చేశారు. వ్యవస్థను నిర్మించడం ఒక ఎత్తయితే.. ఆ వ్యవస్థను నడిపించడం అంతే ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్. మల్లికార్జున, రాయలసీమ యాదవ కమ్యునిటి వెలార్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. నారాయణ యాదవ్, రాయలసీమ దళిత, గిరిజన మానవ హక్కుల వేదిక అధ్యక్షులు జె.వి. రమణ, చేతివృత్తుల ఐక్య వేదక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, ఆర్.పి.ఐ. లీగల్ సెల్ చైర్మన్, అడ్వకేట్ వై. రమేష్ బాబు, ఎపి దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కె. రామాంజనేయులు, ఎమ్మార్పీ పార్టీ అధ్యక్షులు సంగటి మనోహర్, నవ్యాంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కె. శరత్ బాబు, ఎపి దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు రెడ్డెన్న, డా?? బాబు జగ్జీవన్ మూమెంట్ ఆఫ్ ఇండియా, కడప ప్రెసిడెంట్ బి. రెడ్డెన్న తదితర కుల సంఘాలు, పార్టీ నాయకులు అంబేద్కర్ జీవిత విశేషాలు, ప్రస్తుత పరిస్థితులపై ప్రసంగించారు. కార్యక్రమానికి ముందుగా.. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి.. అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే వివిధ పుస్తకాలు, పత్రికలు, చిత్రాల గ్యాలరీనీ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కునత్తం సచివాలయంలో అంబేద్కర్ జయంతీ



కుప్పం, పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 14 : కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని సోమవారం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ నిలిచిపోయిందన్నారు. భారతదేశ గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర లౌకిక రాజ్యాంగ వికసించడంలో అంబేద్కర్ కృషి విశేషం అన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు ఉన్నతమైనదని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, పార్టీ అధ్యక్షులు మునిరత్నం, మాదేశ్, సచివాలయం సిబ్బంది మురళి, రవి పాల్గొన్నారు.

## ఘనంగాబి ,ఆర్ ,అంబేద్కర్ 134వ జయంతి



దొర్నిపాడు ఏప్రిల్ 14పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను తాసిల్దార్ సుభద్ర, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ,ఈ సందరరేగా తాసిల్దార్ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి న్యాయ కోవిదులు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా యావత్ భారతదేశానికి ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘన నివాళు లు అర్పిస్తున్నామన్నారు, అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసినమహానుభావుడు బహుముఖ ప్రజ్ఞాశాలి సంఘసంస్కర్త అయిన బాబా సాహెబ్ భీమ్ రావుఅంబేద్కర్ జయంతి సందరరేగా ఆయనకు శతకోటి వందనాలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సాంబశివుడు ,నాగేష్ ,సర్వే గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఓబులేసు ,జూనియర్ అసిస్టెంట్ గోవిందు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ

భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14, పల్లె వెలుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారులి. సోమవారం జిల్లా కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక, రాజకీయ, సామాజికవేత్తగా అనేక కోణాలలో భారతదేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. చిన్ననాటి నుండి అంటరానితనానికి వ్యతిరేకం, దళితులను దూరం పెట్టే ఆలోచనలకు వ్యతిరేకంగా వారిని చైతన్యపరిచి దళితులకు పెద్ద ఎత్తున స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మనం ఎవరం ఆలోచన చేయకూడదు, వారు బుద్ధిజంను కూడా స్వీకరించడం జరిగిందన్నారు. రాజ్యాంగం రచించిన సందరరేలో కూడా దేశంలో ఉన్నటువంటి అన్ని తెగలు, జాతులు, కులాలు, మతాలకు అందరికీ సామాజిక సమతుల్యత ఉండాలని ఆలోచనతో, దళితులను సర్వసత్తాక భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యులను చేయాలనే ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. దళితుల హక్కుల కోసమే కాకుండా, మహిళలు, కార్మికల హక్కుల కోసం పోరాడిన మహనీయులను పెద్ద ఎత్తున గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా అల్పాదాయ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పెద్ద ఎత్తున గౌరవించుకునేందుకు పుట్టిన, పెరిగిన, చదువుకున్న, చనిపోయిన ప్రాంతాలను అన్నింటిని కలుపుతూ ఒక హబ్ గా ఏర్పాటు చేయాలని ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఈ సందరరేగా తెలిపారు. దీని కారణంగా భారత దేశ ప్రజలే కాకుండా, ప్రపంచమంతా వారు ప్రజల కోసం చేసిన సేవలకు గుర్తింపు లభిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా గౌరవించదగిన గొప్ప వ్యక్తిని అని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఈ సందరరేగా పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని ఒక మహోన్నత దివ్య శక్తిగా మన మధ్యకు వచ్చి భారతీయులను కొనియాడారు. మహిళల హక్కుల కోసం కృషి చేసి, వారు విద్య ద్వారా ఎదగాలని కోరుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ఏ జాతి మహిళలు అయినా విద్య పరంగా, ఆర్థికంగా ఎదుగుతారో ఆ జాతులు ఉన్నతంగా ఎదుగుతాయని గుర్తించి అమలుపరచిన మహోన్నత వ్యక్తిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తుండిపోతారన్నారు. ఒక దివ్య శక్తిని భారతదేశమంతటా స్ఫూర్తిని నింపారని ఆయా వర్గాలు చదువుకుని ముందుకు నడవాలని పిలుపునిచ్చారన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరిగిందని, అదే స్థాయిలో చేరికలు కూడా ఉంటే లక్ష్యాన్ని సాధించినవారం అవుతాం అన్నారు. విద్య ఒకటే అన్నిటికీ మార్గం అని, రిజర్వేషన్లు కల్పించినా చదువుకోని వారు ఉండకూడదని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ లా ఉద్యమించి చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ ప్రతి అడుగులోనూ మేము భాగస్వామ్యం అవుతామని ఈ సందరరేగా స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తితో పయనించాలని ఈ సందరరేగా తెలిపారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు కల్పించాలని ధ్యేయంతో రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు వారి బాటలో పయనించాలని అన్నారు. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్, డివిఎంసి సభ్యులు చీకటమిల్లి మంగరాజు, పొన్నమండ బాలకృష?, జిల్లెళ్ళ సత్య సుధామ, న్యాయవాది చాకూరి జయరాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ప్రసంగించారు

చివరిగా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో ఉంటూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటోలను అందజేసి, అభినందించారు. హై స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయ రాజు, జిల్లా ఎస్టి వెలార్ అధికారి డి.పుష్ప రాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.వరప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్.సువర?రాజు, జిల్లా అధ్యక్షుడు ఇంటి సుందర్ కుమార్, రాష్ట్ర రెల్లి సంఘం ఉపాధ్యక్షులు బోచ్చ ధర్మారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మీడియా విభాగం ఎన్.రాజేష్, మాన్యువల్ స్కావెంజర్స్ సభ్యులు సాయి దుర్గ, సంఘాల నాయకులు జి.సూర్య వరప్రసాదరావు, ఎన్.సాల్మాన్ రాజు, తెన్నేటి జగ్జీవన్, ఏఎస్ డబ్ల్యూ ఓ సిహెచ్.భానుమతి, సూపరింటెండెంట్ ఎస్.ఎన్.వి.సత్యనారాయణ, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల విద్యార్థులు,పాల్గొన్నారు.



## ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ :జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్



ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14: పల్లె వెలుగు భారత రాజ్యాంగ శిల్పి, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని, ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ఘనంగా నివాళులర్పించింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళు లు అర్పించి సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగ నిర్మాత అయిన "డా. బి ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమైనది. వ్యక్తి లో ప్రతిభ ఉంటే అందరిలోని గుర్తింపు వస్తది అనడానికి నిదర్శనమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అనేకమైనటువంటి విద్యలలో ప్రావీణ్యతను సంపాదించిన మహనీయుడు అని,బహుజన హితాయ్, బహుజన సుఖాయ్" అనే తత్వంతో ఆయన బహుళ సంస్కరణలను అమలు చేశారు" అని అన్నారు. డా. బి ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మ్హౌ గ్రామంలో తక్కువ వర్గానికి చెందిన కుటుంబంలో జన్మించి, బాల్యంలో అనేక వివక్షలను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను పొందారు. కోలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్ పొందిన అరుదైన భారతీయులలో ఆయన ఒకరు. ఆయన రచనలు %--% "%ాఆఅఅప్తఉశ్రీఖఆశీఅ శీట ఖుర్వ%", "%ఠప్తవ దీబఁఎప్తు ఖఅఁ ఎఅం ఐప్తుఎఖు%" వంటి గ్రంథాలు %--% విశ్వవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. 1956లో ఆయన బౌద్ధమతాన్ని స్వీకరించడం మానవతా విలువలకు ఆయన అంకితభావాన్ని సూచిస్తుంది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు మనకు మార్గదర్శిగా నిలవాలి. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి అని, పోలీస్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యోగ నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్యచంద్రరావు ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్.ఎస్.ఎస్. శేఖర్ ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్ , డి టి సి డీఎస్పీ ప్రసాద రావు ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ,,ఆర్.ఐ. పవన్ కుమార్ , డి సి ఆర్ బి ఎస్ఐ రాజా రెడ్డి ఆర్.ఎస్.ఐ భాస్కర రావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం పితామహుడు గొప్ప రాజ నీతిజ్ఞుడు ఉప శాసనసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు

**భీమవరం చీప్ బ్యూరో ఏప్రిల్ 14.పల్లె వెలుగు** భారత రాజ్యాంగం పితామహుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర ఉప శాసన సభాపతి కనుమూరి రఘురామ కృష?ంరాజు అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా సోమవారం భీమవరం అంబేద్కర్ సర్కిల్ నందు వున్న విగ్రహానికి రాష్ట్ర ఉప శాసనసభ పతి కనుమూరి రఘురామ కృష?ంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఉపసభాపతి రఘురామ కృష?ంరాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. భారతదేశం ఇంత ఐక్యంగా ఉన్నది అంటే ఆయన ప్రవేశపెట్టిన రాజ్యాంగమే కారణమన్నారు. అయన వర్ధంతికి, జయంతికి పరిమితం కాని ఒకే ఒక్క గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ రోజున ఆయన విగ్రహం లేని గ్రామం అంటూ లేదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను దేశ ప్రజలందరూ ఇంతగా గౌరవిస్తున్నారంటే ఆయన వ్యక్తిత్వం, సమానత్వం ఆయన రాజ్యాంగంలో చూపించారన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో 150 అడుగుల విగ్రహాలను నిర్మించటం జరిగిందని అన్నారు. రాజ్యాంగంలో ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు ప్రపంచంలో ఏ రాజ్యాంగంలోనూ లేవు అన్నారు. ప్రపంచ దేశాలలో భారత దేశ రాజ్యాంగమే గొప్పది అన్నారు. ఎన్నో వర్గాలు, జాతులు, కుల, మతాలను సమన్వయ పరుస్తూ ఒక అదుతేమైన రాజ్యాంగం స ృష్టించి ఎన్నో సంస్కరణలు రాజ్యాంగంలో పొందుపరిచి భారతదేశానికి ఒక ఫెడరల్ విధానమును తీసుకుని వచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష?ంరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకువెళ్లడానికి కీలకపాత్ర పోషించారన్నారు. 1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి న్యాయశాఖ మంత్రి అయ్యారని అన్నారు. ఆయన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సంస్కరణలు రూపొందించి పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహనీయుని ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందరరేగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు..

### డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన: ఇన్చార్జి కలెక్టర్ పి ధాత్రి రెడ్డి

**ఏలూరు, చీప్ బ్యూరో ఏప్రిల్, 14పల్లె వెలుగు** భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏలూరు పాత బస్టాండ్ వద్దగల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఇన్ చార్జి కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు దాసరి ఆంజనేయులు, మెండెం సంతోష కుమార్, మేతర అజేయ్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సోషల్ వెలేఫేర్ జెడి వి. జయప్రకాష్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడటంతోపాటు అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజానికి సమానత్వాన్ని ప్రసాధించిన గొప్పవ్యక్తి అన్నారు.



# నూతన అంబెడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

### అంబెడ్కర్ రాజ్యాంగం రూప కల్పనలో కీలక పాత్ర పోషించారు

### రాజ్యాంగం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి.. ఎం.పి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని అవగాహన పెంచుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. అంబెడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబెద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.. అనంతరం కేక్ కట్ చేశారు... ఈ సందరరేగా ఆయన అంబెడ్కర్ భారత రాజ్యాంగం రూప కల్పనలో కీలక పాత్ర పోషించడం తో పాటు దళితుల హక్కుల కోసం పోరాడారన్నారు నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల నేడు బడుగు బలహీన వర్గాల వారు అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందుతున్నారన్నారు... కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వారోత్సవాల పేరిట అందరికి రాజ్యాంగ పై అవగాహన కలిపిస్తుందన్న ఎం.పి, రాజ్యాంగంలో కలిపించిన హక్కులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు.. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న బీ.సీ, ఎస్సీ బాలికల వసతి గ ృహంలో నిర్వహించిన అంబెడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎం.పి నాగరాజు, కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు.. అనంతరం వసతి గ ృహాన్ని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వెల్దండ మండల కేంద్రంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ర్ అంబేద్కర్ 134 వ జయంతి సందరరేగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారు మరియు గ్రామ పెద్దలు యువకులు పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది



# కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు) ఏప్రిల్ 14 :** కుప్పం పట్టణంలోని, కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ అందించిన రాజ్యాంగం భారతదేశ ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు



**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 14వ తారీకు** గూడూరు మండలం జులకల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు తద్వారా స్వీట్లు పంచి ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని జరుపుకున్నారు గ్రామ పెద్దలు యువకులు ఉత్సాహంతో పాల్గొని వారి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ సెక్రటరీ. సచివాలయ సిబ్బంది.ఎస్సీకాలనీ గ్రామపెద్దలు.యాకోబు.కోరంజి ధోని బజారి.చిన్న అయ్యన్న.ఎస్ నాగరాజు.బి ఏసేపు. జి.గిడ్డయ్య. తదితరులు పాల్గొన్నారు

# డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 .పల్లె వెలుగు ):** భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందరరేగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గ ృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు, దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉంటూ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ గా తాను ఎంపికైన తర్వాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసిందన్నారు. సదరు రాజ్యాంగంలో దేశ అభివ ృద్ధి, సంక్షేమానికి అణుగుణంగా ఎప్పటికపుడు సవరణలు చేసుకోవడం జరుగుతుందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, రచయితతో పాటు వారు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావని వారి మేధస్సుకు మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత భావితరాలు కూడా వారు అందించిన సంక్షేమ ఫలాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న అంటరానితం, కుల వివక్షతను చదువుతో అధిగమించారని, అందుకు విద్యార్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంత ప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలని... సరైన విద్య ఉంటే ఎంతటి అవరోధనైనా ఎదుర్కొని నిలబడి ఉన్నత స్థాయిలో నిలబడి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో పాటు మరికొంత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో వచ్చే ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను వసతి గ ృహాల్లోనే నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తదనుగుణంగా వారి ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఎకనమిక్స్ లాంటి కష్టమైన సబ్జెక్టులో పిహెచ్డి పొందిన మొట్టమొదట వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు.జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గ ృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గ ృహంలో చేర్పడం జరిగిందని అందుకు వసతి గ ృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు కూడా కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సబ్జెక్ట్ పై పట్టు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఫోన్స్, టాబ్స్ మాయలో పడి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయాల్లో మహనీయులు వ్రాసిన పుస్తకాలను పఠనం చేయాలన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ముఖ్యంగా ఆత్మరక్షణ కొరకు కరాటే, స్విమ్మింగ్ తదితర ఆటల్లో కూడా రాణించాలన్నారు. ఎక్కువ శాతం గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ గారు ముఖ్యంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంశాలను తెలుపడం జరిగిందని ఆ పదాలను మన జీవితంలో అన్వయించుకోవాలన్నారు. జిల్లాలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి



విగ్రహం ఏర్పాటు చేయడానికి పట్టణంలో చాలా స్థలాలను పరిశీలించడం జరిగిందని చివరికి అందరీ సమ్మతితో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అంతకుముందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గ ృహంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం దళిత సంఘాల నాయకులు బాలస్వామి, బాల నాయక్, జీవన్ రాజ్, డివిఎంసి/సఫాయి కర్మచారి చైర్మన్ చెన్నమ్మ సభ్యులు మహేశ్వరి, లక్ష్మి, శ్రీరాములు, దామోదర నాగశేషు, లక్ష్మన్న, జాషువ, దేవదానం, భూషణ్, బెనర్జీ, విద్యార్థిని పూజిత డా.బి.ఆర్.అంబేద్కర్ దేశ అభివ ృద్ధికి చేసిన క ృషిని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు చింతామణి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ జమీవుల్లా, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు, కౌన్సిలర్ అనూష తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ నేపథ్యంతో రూపొందించిన జానపద, ఫోక్ డాన్స్ విద్యార్థినిలు ఇచిన న ృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవలి వెలువడిన ఇంటర్మీడియట్, వొకేషనల్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకాలను ప్రధానం చేశారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి



**సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 14వ తారీకు** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివ ృద్ధికి పాటుపడదామని ఎంపీడీవో రాణెమ్మ పిలుపునిచ్చారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అంబేద్కర్ గారి 134వ జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందరరేగా ఎంపీడీవో మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి ఆస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన సూార్తీ ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ అని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవోరాణెమ్మ. ఏఎస్ఓ శ్రీనివాసులు. ఏపీవో రామన్న. పంచాయతీ సెక్రటరీ సునీల్ రాణి. టిఏ ఉమామహేశ్వరి. టిఏ గోవర్ధన్. లక్ష్మన్న.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ



**సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 14 తారీకు** సి బెళగల్ మండలం పలుగుదొడ్డి గ్రామంలో (చెరువు పల్లె) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందరరేగా ఏర్పాటుచేసిన నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన సి బెళగల్ మండల తాసిల్దార్ పురుషోత్తముడు మరియు సి బెళగల్ల ఎస్సై తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పురుషోత్తంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు ఆ గ్రామ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండల తాసిల్దార్ పురుషోత్తముడు సి బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి తిమ్మప్ప వెంకటేశు భీమన్న నాగరాజు దేవదానం మిద్దె దేవదాసు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

## అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదాం.

**కర్నూలు పల్లె వెలుగు**...డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సంధర్బంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో కర్నూలు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష?మోహన్ లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , కృష?మోహన్ లు మాట్లాడుతూ ...నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడన్నారు. న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడన్నారు. అంబేద్కర్ ఆశయాలను సూార్తీగా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు జావేద్, సోమశేఖర్ నాయక్, నారాయణ, ఆర్ ఎస్సైలు, ఎఆర్ , స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు



# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా లోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో సోమవారం అంబేద్కర్ జయంతిని జరుపుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ,ప్రిన్సిప ల్ మాధవీలత మేడమ్ విచ్చేసి మాట్లాడుతూ డాఎఎ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891 న జన్మించారు. భారత రాజ్యాంగాన్ని రూపొం దించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడడంలో ఆయన కీలక పాత్రను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని జరుపుకుంటారని తెలియజేశారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు...... డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు సూచించారు.. సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గ ృహంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు... ఈ సందరరేగా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి విద్యార్థులకు వివరించారు.. ఈరోజు భారతదేశమంతా అలాగే ప్రపంచవ్యాప్తంగా కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామన్నారు.... 1891లో అంటే దాదాపు 133 ఏళ్ల కిందట ఏప్రిల్ 14 వ తేదీన సుబేదార్ రాంజీ సక్పాల్ మరియు బీమ్ భాయ్ దంపతులకు 14వ సంతానంగా జన్మించడం జరిగిందన్నారు...ఆ కాలంలో అస్పృస్యత, అంటరానితనం ఎక్కువగా ఉండేదన్నారు...... అంబేద్కర్ స్కూల్ లో చదివే రోజుల్లోనే సామాజిక వివక్ష ను ఎదుర్కొన్నారన్నారు..అంబేద్కర్ జీవితంలో చిన్నతనంలో ఉన్న కష్టాలు అధిగమిస్తూ, విద్యను అభ్యసించే సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వల్ల ప్రశ్నించే ద ృక్పథాన్ని అలవాటు చేసుకున్నారన్నారు...ఆయన బరోడా మహారాజు ఉపకార వేతనంతో డిగ్రీను పూర్తి చేశారన్నారు... ఆయనకు ఆ సంస్థానంలో అక్కడే జాబ్ వచ్చిందని, కానీ ఆ జాబ్ ను వదిలేసి ఇంకా బాగా చదవాలని, మహారాజు సహకారంతోనే ఆయన పై చదువులకు వెళ్లడం జరిగిందన్నారు... లా, పీహెచ్డీ కంప్లీట్ చేశారన్నారు... 1915-16 లో అంటరానితనం ఉన్న పరిస్థితుల్లో లండన్ కొలంబియా విశ్వవిద్యాలయంకు వెళ్లి విదేశాల్లో చదివి మరల తిరిగి వచ్చి సమాజంలో ఉన్న అస్పృశ్యత, అంటరానితనం లను రూపుమాపాలని, అందరూ సమానంగా ఉండాలి అనే నినాదంతో పోరాటం మొదలుపెట్టారన్నారు..చదువు, న్యాయవాద వ ృత్తి,రాజకీయాలు ఈ మూడింటి లోనూ ఆయన అగ్రగామిగా ఉన్నారన్నారు.. భారతదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా పని చేయడం జరిగిందన్నారు.. ప్రతి మతానికి ఒక పవిత్ర గ్రంథం ఉంటుందనీ, భారతీయులందరికీ కూడా పవిత్రమైన గ్రంథం ఏంటంటే అది భారత రాజ్యాంగం అన్నారు.. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ గ కష్టపడి మనందరికీ అందించడం జరిగిందన్నారు... ఇన్ని సంవత్సరాలు తర్వాత కూడా రాజ్యాంగంపై దేశమంతా కట్టుబడి ఉందంటే ఆయన ఎంత విజనరీ గా రాశారో అర్థమవుతుందన్నారు.. ఈరోజు అనుభవిస్తున్న సమాన అవకాశాలు ఆయన రాజ్యాంగంలో పొందుపరచడం వల్లే సాధ్యమయ్యాయన్నారు.. విద్యార్థి దశ నుంచి చివరి దశ వరకు ప్రతి మనిషికి ఒక ఆదర్శంగా ఆయన జీవితం ఉంటుందన్నారు... అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని తాను కూడా ఇక్కడ కాల్వబుగ్గ స్కూల్ లో చదువుకొని ఈ స్థాయికి వచ్చానన్నారు.. అంబేద్కర్ ను ఆదర్శంగా పెట్టుకుని మీరందరూ కూడా ఉన్నత స్థాయికి వెళ్ళాలనీ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయాలకు పునరంకితం కావాలన్నారు...రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, సాంఘిక సంక్షేమ వసతి గ ృహాల మరమతులకు 7 కోట్ల రూపాయలను, అదే విధంగా బీసీ సంక్షేమ వసతి గ ృహాల మరమతులకు కోటిన్నర రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు..ఈ ఈ నెల చివరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు..కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ అంటేనే మనకు గుర్తుకు వచ్చేది మన భారత రాజ్యాంగం



అన్నారు.. ఈ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో రచించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఉన్న ఎన్నో సమస్యల పైన పోరాడిన మహనీయుడు, బాల్య వివాహాలను నియంత్రించడానికి పోరాడిన గొప్ప నాయకుడని తెలిపారు..

అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్య తత్వవేత్త, న్యాయ స్వేఛ్ఛ, సమానత్వం, సమాజంలో అన్ని రంగాల్లో అందరికీ అందించాలని తపించిన గొప్ప మానవ మూర్తి అని ఆయన కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు... అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామాగ్రిని కలెక్టర్ గారు సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గ ృహానికి అందజేశారు.. తొలుత హాస్టల్ విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హాస్టల్లోని పూర్వపు విద్యార్థులు వారి యొక్క అనుభవాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఇద్దరు పూర్వపు విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. అదే విధంగా పూర్వ విద్యార్థి అయిన అనంతపురం రూరల్ సీఐ ని కలెక్టర్ సన్మానించారు.. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగ లక్ష్మి దేవి, వెల్దుర్తి జడ్పిటిసి సుంకన్న, వివిధ కుల సంఘాల నాయకులు,హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భారత దేశ పితామహుడు

## మహిళా మండలి అధ్యక్షురాలు షమీం బేగం



పల్లె వెలుగు. ఏప్రిల్ 14 డోన్ అంబేద్కర్134 వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మహిళా మండలి అధ్యక్షురాలు షమీం బేగం మాట్లాడుతూ పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు ల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క కుల,మత, వర్గ, వైశ్యమాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన ధర్మనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత జాతికి దిక్సూచిగా నిలచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలన దక్షుడు, అంతర్జాతీయ స్థాయిల్లో భారత కీర్తి పతాకానికి రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్. అంబేద్కర్ మాత్రమే కాదు. అతీత శక్తి అని షమీం బేగం చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు షమీం బేగం, సూర్య పద్మావతి, మాధవి లత, వడ్డే సుజాత, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు



కర్నూలు పల్లె వెలుగు. ......డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచి మనకు దిక్సూచిగా ఉంటూ నేటికీ మనలను ముందుకు నడిపిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాతగా, భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని, విశ్వ వ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించడం ద్వారా భారతదేశానికి దశ, దిశ చూపించారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ జయంతిని దేశమంతటా పండగ వాతావరణంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భారతదేశ ప్రజల్లో సమానత్వం కోసం అహర్నిశలు తపించిన క ృషీవలుడని కమిషనర్ చెప్పారు.కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది శేషాద్రి, మోహన్, తిప్పన్న, నూర్ అహ్మద్, దామోదర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నుదారులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు. . రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపులపై వర్తింపజేస్తున్న రాయితీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిదారుల వడ్డీపై 50% రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ముందస్తు చెల్లింపులపై 5% పన్ను రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని, వీటికి గడువు ఏప్రిల్ 30 వరకు మాత్రమేనని వెల్లడించారు. పన్నులను నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు, ప్రత్యేక కౌంటర్లలో సైతం చెల్లించవచ్చన్నారు. అలాగే పురమిత్ర యాప్, మీసేవ, ఆన్లైన్ కేంద్రంలో సైతం చెల్లించవచ్చన్నారు. పన్నుదారులు సత్వరమే పన్నులు చెల్లించి రాయితీలను పొందాలని, నగరాభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ క్రిస్టోఫర్, పాల్గొన్నారు.

# రైలు సమయంలో మార్పులు చేయాలి



నంద్యాల బ్యూరో. ఏప్రిల్ 14 .పల్లె వెలుగు. ):అమ ృత్ భారత్ పథకం లో భాగంగా నంద్యాల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న డెవలప్ మెంట్ పనులు గుంటూరు డి అర్ యం సుధీష? సేన్ పరిశీలించారు .నంద్యాల చుట్టూ వున్న గ్రామీణ ప్రాంత ప్రజలు నంద్యాల రైల్వే స్టేషన్ ను ఆధారం చేసుకొని ట్రైన్ ప్రయాణం సాగిస్తున్నారు . తిరుపతి/రే ణిగుంట,కడప,ప్రొద్దుటూరు, వైపు వెళ్ళు ప్రయాణికులు నంద్యాల - రేణిగుంట డెమో (17211) ట్రైన్ లో ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం ఆ ట్రైన్ టైం టేబుల్ ను మార్పు చేశారు. ఉదయం (6:00 గంటలకు) ముందుకు సవరించారు .పాత టైం టేబుల్ (ఉదయం 6:30 గంటలకు ) వుండేది . పాత టైం టేబుల్ గ్రామీణ ప్రాంత ప్రజలకు అనుకూలంగా వుండేది .ఎందుకంటే నంద్యాల చుట్టూ వున్న ప్రజలు తెల్లవారు జామునలేచి స్టేషన్ కు చేరుకోవటం ఇబ్బందికరం .మహిళలు, చిన్నపిల్లలు,సీనియర్ సిటిజన్స్ ,ఇలా అందరూ ప్రయాణికులు ఇబ్బందులు పడే అవకాశం వుంది .ఈ ట్రైన్ ప్రారంబ సమయం నంద్యాల లో 6:30 - 7:00 గంటలకు ఉంచేలా,రిటర్న్ లో రాత్రి 7:30 -8:00 గంటలకు చేరుకొనే లాగ సవరించాలని రైల్వే అధికారులను గ్రామీణ ప్రాంత ప్రజలు కోరారు. క నంద్యాల నుంచి రేణిగుంట కు బస్ లో 500 రూపాయలు టికెట్ అవుతుంది . ట్రైన్ లో టికెట్ 100 రూపాయలు అవుతుంది.పేద ,బలహీన వర్గాలవారికి ట్రైన్ ప్రయాణం ముఖ్యమైంది . నంద్యాల - డోన్ - కర్నూలు డెమో ట్రైన్ (77210)టైం టేబుల్ కూడా మార్పు చేయవలసిన అవసరం వుంది. ప్రస్తుతం నంద్యాల లో ప్రారంభ సమయం ఉదయం 6:15 గంటలకు మార్పు చేయవలసిన సమయం ఉదయం 6:30-



7:00 గంటలకు రిటర్న్ లో నంద్యాల కు చేరుకొను సమయం రాత్రి 7:30 -8:00 గంటలకు వుండేలా మార్పు చేస్తే గ్రామీణ ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.ప్రస్తుతం ఈ రెండు ట్రైన్ లు తెల్లవారక ముందే నంద్యాల నుంచి ప్రారంభం అయ్యి రాత్రి నంద్యాలకు ఆలస్యంగా చేరుకుంటున్నాయి. ఈ సమయాలను మార్పు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైల్వే ఉన్నత అధికారులను గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న కోడుమూరు నియోజవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జి

## డాక్టర్ ఆదిమూలపు సతీష్

సి బెళగల్‌పల్లె వెలుగు. ఏప్రిల్ 14తారీకు సి.బెళగల్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందరరేగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్, జై భీమ్, జై భీమ్, అనే నినాదంతో నివ్వాలి అర్పించిన కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ సి.బెళగల్ మండల పరిధిలోని పలుకు దొడ్డి గ్రామ నాయకుల ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ గారికి పూలమాల వేసి నినాదాలు అర్పించిన కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ బీసీ మైనార్టీ వాళ్లకు పేదవాళ్లకు విద్యను అందించే విధంగా ఆయన క ృషి చేశారు. అంబేద్కర్ గారి ఆశయాలతో ప్రతి పేదవాళ్లు చదువుకునే విధంగా ప్రతి ఒక్కరు క ృషి చేయాలని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం క ృషి చేయడానికి ఆయన అంకితం చేశారు. పేదవాళ్లకు విద్య అందించడంలో నేను ముందు ఉంటానని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులు డాక్టర్ ఆదిమూలపు సతీష్ పూలమాల శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో. మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి.సర్పంచ్ పాండురంగన్న. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ గోవింద రెడ్డి. తులసి రెడ్డి.



శ్రీనివాసరెడ్డి.రామచంద్రారెడ్డి.కర్నూల్ మండల ఉపాధ్యక్షులు నెహెమ్యా. కో ఆప్షన్ నెంబర్ కోడుమూరు వైద్య విభాగ అధ్యక్షులు అరుణ్.మండల కన్వీనర్ మోహన్ బాబు. బాయికాటి మద్దిలేటి.మహానంది. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా ఉలిందకొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



కర్నూలు పల్లె వెలుగు... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మరియు శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందరరేగా శ్రీయుత జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి జి. నాసర రెడ్డి ఉలిందకొండ గ్రామపంచాయతీలోని ఎస్సి హాస్టల్ నందు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థినిలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర మరియు విద్యార్థి దశలో జీవితాన్ని మలుచుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల అభివ ృద్ధి అధికారి జి. నాగ శేషాచల రెడ్డి డిప్యూటీ మండల అభివ ృద్ధి అధికారి జి. నాగేష్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్.యు. కల్పన పంచాయతీ కార్యదర్శి ఎం నాగేశ్వరావు పంచాయతీ సర్పంచ్. ఎం. సుంకులమ్మ తెలుగుదేశం సీనియర్ నాయకులు రంగస్వామి రెడ్డి , యుద్ధం రమణ , యుద్ధం శ్రీకాంత్ , విక్రమ్ ,కేపీ తండా వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఇవే మా ఘన నివాళులు

## -ఆకుమల్ల రహీమ్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . పల్లె వెలుగు. ):నంద్యాల పట్టణంలోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి 134 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందరరేగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకు మల్ల రహీం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతి పేదరిక కుటుంబంలో జన్మించి పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావిగా భారత దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలన్నీ వీరి మేధాశక్తికి భారత రాజ్యాంగ నిర్మాణంలో వీరికీలక పాత్ర గురించి గుర్తించి ప్రపంచంలోని అనేక దేశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరు మీద లైబ్రరీలు మ్యూజియంలో ఏర్పాటు చేసి వీరి సేవలు వీరి ఆశయాలు భవిష్యత్తు తరాలకు గుర్తుండే విధంగా ఆయా దేశాలన్నీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద ఏర్పాటు చేయడం ఇది మన భారతదేశ పౌరుడిగా ఎంతో గర్వించదగ్గ విషయం భారతదేశంలో కూడా వారి ఆశయాలు నెరవేరాలంటే ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ గ్రంధాన్ని చదివి అర్థం చేసుకొని అవగాహన పొంది రాజ్యాంగ అమలుకు క ృషి చేయాలని మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశం మీద ప్రజలకు నిరంతరం శిక్షణ ఇస్తూ అవగాహన కలిగిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ వస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం తెలిపారు.భారతదేశ సమానంగా మరియు సమగ్రంగా అభివ ృద్ధి చెందాలంటే భారత దేశ ప్రజల అందరికీ సాంఘిక ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన అభివ ృద్ధికి క ృషి చేయాలని భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరచుకొని ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆ దిశగా ఏ ప్రభుత్వాలు కూడా క ృషి చేయకపోవడం భాదాకారం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రహీం, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా జిల్లా కోశాధికారి రహంతుల్లా పట్టణ ఉపాధ్యక్షులు నబి రసూల్ నంద్యాల మండల ఉపాధ్యక్షులు చాబోలు ఆరిఫ్, సభ్యులు చంద్రపాల్ సంజీవ రాజు సయ్యద్ మౌలాలి ఇక్బాల్ బాషా మదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి పి.శాంతికళ

కర్నూలు పల్లె వెలుగు..జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి పి.శాంతికళ ఆధ్వర్యంలో " డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి " కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి పి.శాంతికళ వారి కార్యాలయ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి మరియు స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి న్యాయ శాఖా మంత్రి అయిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీన జన్మించారని , ఈ రోజు 135 వ జన్మదినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారతీయ చరిత్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త , సంఘ సంస్కర్త, సామాజిక వివక్షను నిర్మూలించడానికి మరియు మహిళలు హక్కుల కోసం పోరాడటానికి తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అని కూడా పిలుస్తారని గుర్తు చేసారు. 1990 లొ భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరణానంతరం ప్రకటించిందని తెలిపారు. అంతేకాకుండా భారత సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన అపారమైన క ృషిని , సమానత్వం మరియు సామాజిక న్యాయాన్ని పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా క ృషి చేయాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాదినిరోదక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద బాబు , డాక్టర్ శైలేష్ కుమార్ , సంచార వాహన సేవల జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు , హేమసుందరం , డెమో శ్రీనివాసులు శెట్టి ,అన్నపూర్ణమ్మమ , డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి ,చలపతి, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత , హెల్త్ సూపర్వైసర్లు మొక్షేశ్వర్ , నాగరాజు, ఆరోగ్య కార్యకర్త రాముడు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ

### పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్

**కర్నూలు పల్లె వెలుగు....** మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. కర్నూల్ పట్టణంలో కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సభకు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా విచ్చేసిన పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. యువ గళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో



నెంబర్ 77 రద్దు చేస్తా అని చెప్పి నేడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3600 కోట్ల ఫీజులు బకాయిలను విడుదల చేయాలి. తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు దామోదర్, పీవైఎల్ నాయకుడు ఇమామ్ భాష, సురేష్ , రాజు, తేజ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఎడ్ల బల ప్రదర్శన ప్రారంభించిన.. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా మార్చి 14 పల్లె వెలుగు.** మండల పరిధిలోని తత్తూరు గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి తిరుణాల సందరరేగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య పోటీలు ప్రారంభించారు. ఒంగోలు జాతి గిత్తల బలప్రదర్శన తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు పోటీలు జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో మంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, నారపు రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రవికాంత్, గ్రామమరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది. మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి

## పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నాం.

### టిడిఆర్ బాండ్లు అందజేసిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14 పల్లె వెలుగు.** నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 22 మందికి సోమవారం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆన్లైన్ చేయించడం కోసం మేళా నిర్వహిస్తున్నామని అన్నారు 95శాతం ఆన్లైన్ చేశామని, కోర్టు కేసులు, ప్రభుత్వ, టిటిడి భూములు, 22 ఏ కింద ఉన్నవి మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఐదు బాండ్లు ఇచ్చామని, సోమవారం 22 టిడిఆర్ బాండ్లు లబ్దిదారులకు స్వయంగా అందజేశామని అన్నారు. ఖాళీ జాగాలకు లొకాలిటీ వాల్యూ ప్రకారం గుర్తించామని అన్నారు. టిడిఆర్ బాండ్ల కమిటీ సమావేశమై 96 మందికి ప్రీ అప్రూవల్ తీసుకుని అర్హత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇస్తే తరువాత బాండ్లు అందజేస్తామని అన్నారు. వీరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆర్.డి, విజయభాస్కర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ సూర్తితో యువత ముందుకు సాగాలి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్.

**కర్నూలుపల్లె వెలుగు.....**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహెూన్నతుడు అని, వారి సూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు. అందుకొరకే జన్మించి వంద సంవత్సరాలు పూర్తి అయిన బిఆర్ అంబేద్కర్ ని ఇప్పుడు కూడా మనం స్మరించుకుంటు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం లో రాజ్యాంగం లోని విధివిధానాలను సక్రమంగా అమలు పరుస్తోందని మంత్రి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూర్తితో యువత ముందుకు సాగాలి అని మంత్రి అన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏఆశయాలతో అయితే రాజ్యాంగ పీఠికను వ్రాశారో అందులో భాగంగా మాలాంటి సామాన్యులు కూడా బడుగు బలహీన వర్గాల కు చెందిన వారం రాజకీయపరంగా చైతన్యవంతులమై చట్ట సభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతును అక్కడ వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఇదంతా కేవలం బిఆర్ అంబేద్కర్ ఏ ఆశయముతో అయితే రాశారో అందులో భాగమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. మా వెనుక ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని గౌరవించుకుంటు, ఆహక్కులను పొందుతూ సమ సమాజ స్థాపన లక్ష్యంగానే ముందుకు సాగాలన్నారు, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ సంవత్సరం రాజ్యాంగ ఉత్సవాలను కూడా పాటించాలని పార్లమెంటులో చెప్పారని అంటే ఇది రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించు కుంటు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల వారు కూడ రాజ్యాంగ ఫలాలను ఆస్వాదిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని ఎంపీ అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సమ సమాజంలో అందరికీ సమాన హక్కులు కావాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని, పోరాడిన వ్యక్తి అని అందుకొరకే ఈరోజు సమాజం లో ఈ విధంగా ఉంటున్నామని అన్నారు, నిరుపేద కుటుంబంలో ఉండిన విద్యను అభ్యసించి ఒక రాజకీయ నాయకుడిగా, ఆర్థికవేత్తగా, ఎదిగాడని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,వివిధ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ. ఎమ్మెల్యే గిస్తా జయ సూర్య



**జూపాడుబంగ్లా ఏప్రిల్ 14 పల్లె వెలుగు.** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే కృషి చేశారన్నారు. ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాజ్యాంగాన్ని రచించి వర్గాల మన్నాలు పొందిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాలు, మోహన్ రెడ్డి, రమణారెడ్డి గోపాల్ గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే 32 డిగ్రీలు 8 భాషలలో ప్రావీణ్యం పొందిన మహనీయుడు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 14 పల్లె వెలుగు.** భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందరరేగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సౌత్ జోనల్ చైర్మన్ రత్న రాజు , ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ బోర్డు ప్రెసిడెంట్, మాజీ ఏపీపీ, న్యాయవాది డి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో ఆళ్లగడ్డ పట్టణంలో నాలుగు రోడ్ల సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందరరేగా రత్న రాజు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ చిన్న వయస్సు లోనే 32 డిగ్రీలు,8 భాషలలో ప్రావీణ్యం పొందడమే కాకుండా. మహిళలు, శ్రామికులు ఎదుగుదలకు, వారి హక్కుల కోరకు మరియు కుల వివక్ష కు వ్యతిరేకంగా పోరాడడం జరిగింది. మాజీ ఏపీపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచనలో డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ గ దూరదృష్టి తో వహించిన ప్రముఖ పాత్ర వెలకట్టలేనిది అని, అంతే కాకుండ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1947-1951 వరకు మొదటి లా మినిస్టర్ అఫ్ ఇండియా గా వ్యవహరించి నూతన దేశములో రాజ్యాంగ ప్రకారం రూల్ ఆఫ్ లా అమలులో ఆయన బలమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లో బర్డ్స్ కోఆర్డినేటర్ దివాకర్, విఖ్యాత్, మరియు శ్రీ వికాస్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ సూర్తితో యువత ముందుకు సాగాలి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్.



**కర్నూలు పల్లె వెలుగు.** ......భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహెూన్నతుడు అని, వారి సూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు. అందుకొరకే జన్మించి వంద సంవత్సరాలు పూర్తి అయిన బిఆర్ అంబేద్కర్ ని ఇప్పుడు కూడా మనం స్మరించుకుంటు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం లో రాజ్యాంగం లోని విధివిధానాలను సక్రమంగా అమలు పరుస్తోందని మంత్రి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూర్తితో యువత ముందుకు సాగాలి అని మంత్రి అన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏఆశయాలతో అయితే రాజ్యాంగ పీఠికను వ్రాశారో అందులో భాగంగా మాలాంటి సామాన్యులు కూడా బడుగు బలహీన వర్గాల కు చెందిన వారం రాజకీయపరంగా చైతన్యవంతులమై చట్ట సభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతును అక్కడ వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఇదంతా కేవలం బిఆర్ అంబేద్కర్ ఏ ఆశయముతో అయితే రాశారో అందులో భాగమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. మా వెనుక ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని గౌరవించుకుంటు, ఆహక్కులను పొందుతూ సమ సమాజ స్థాపన లక్ష్యంగానే ముందుకు సాగాలన్నారు, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ సంవత్సరం రాజ్యాంగ ఉత్సవాలను కూడా పాటించాలని పార్లమెంటులో చెప్పారని అంటే ఇది రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించు కుంటు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల వారు కూడ రాజ్యాంగ ఫలాలను ఆస్వాదిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని ఎంపీ అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సమ సమాజంలో అందరికీ సమాన హక్కులు కావాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని, పోరాడిన వ్యక్తి అని అందుకొరకే ఈరోజు సమాజం లో ఈ విధంగా ఉంటున్నామని అన్నారు, నిరుపేద కుటుంబంలో ఉండిన విద్యను అభ్యసించి ఒక రాజకీయ నాయకుడిగా, ఆర్థికవేత్తగా, ఎదిగాడని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,వివిధ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి 17,77,138 రు.చెక్కులను పంపిణీ చేసిన గౌరు ఎమ్మెల్యే చరిత రెడ్డి.





**పల్లె వెలుగు. గడివేముల** పాణ్యం నియోజకవర్గంలో లబ్ధిదారులకు విలువైన ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేసిన టిడిపి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పాణ్య%శీ% శాశ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు సుమారుగా 17,77,138/-రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.

**చెక్కుల వివరాలు..** కుమ్మరి సోమన్న 30,300/- (బుజనూరు) శివాంజనేయులు కనీకే 25,655/- చాకలి నాగేశ్వరీ %జ%/0 చాకలి రవి 75,901/- వడుగండ్ల అశోక్ కుమార్ రెడ్డి 1,53,930/- హనుమంతచార్యులు 99,750/- గొల్ల గోకారి 2,75,957/- తినేటి చంద్రకళా1,18,000/-(పెసర వాయి) పెద్దింటి సాహెబ్ భాష 1,0,0711/- షేక్ మహబూబ్ భాష 20595/ దూదేకుల ఖదిర్ 45884/-(గడివేముల) పసలాడి చంద్ర కల 30028/- తాపేట శ్యామలమ్మ 20250/- (పెసర వాయి) జూరెడ్డి పురుషోత్తం రెడ్డి (డెత్) 3,50,000/- పింజరి ఆలీ పీరా 66745/- రమేష్ (డెత్)/- 4,00,000/- సహాయనిది నుండి 17,77,138/- రూ ను చరిత రెడ్డి లబ్ధిదారులకు అందజేశరు.ఈ కార్యక్రమంలో గడివేముల టిడిపి యువ నాయకులు నరేంద్రనాథ్ రెడ్డి, పెసరవాయి ఒడ్డు ప్రశాంతి, నియోజకవర్గ టిడిపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారతదేశ రాజ్యాంగ పితామహుడు డాక్టర్ అంబేద్కర్,

### రైతు సంఘం ఆత్మకూర్



**ఆత్మకూరు ఏప్రిల్ 14పల్లె వెలుగు.** భారత రాజ్యాంగ పితామహుడు బాబా.సాహెబ్.అంబేద్కర్ అని రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్.మునీర్ బాషా, రైతు సేవా సంఘం అధ్యక్షులు భైరాపురం రహంతుల్లా,కృషి పండ్లతోటల సంఘం అధ్యక్షులు భైరపురం మహేబూబ్ బాషా తెలిపారు. ఈ సందరరేగా నంద్యాల టర్నింగ్ లోని రైతు సేవ సంఘం కార్యాలయం లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రచించారు అన్నారు.న్యాయ,ఆర్థిక,సామాజిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారు.భారతదేశ చరిత్రలో ప్రతిఒక్కరూ స్మరించుకునే వ్యక్తి అంబేద్కర్ అన్నారు. 1990లో అంబేద్కర్ గారికి ఆయనకు భారతరత్న అవార్డు దక్కిందన్నారు.లి ఈ కార్యక్రమంలో ఉమర్ అలీ గారి నిజాముద్దీన్, టైగర్ బాబు, మోమిన్ ఇసూ, ముసలముదు రసూల్, రాజమద్ గారి ఇబ్రహీం, తలముడిపి గౌస్, వెంకట్ రాముడు, శివ, కావా ఖాదర్, మీర్రుసగారి కోళ్ల వలి, నస్యం షఫీ ఉల్లా,పేట మాసూం, కురుకుంద వెంకటేశ్వర్లు, స్టోర్ నవీ, రాజమద్ గారి రబ్బాని, కాజాముద్దీన్ ఉప్పు సత్తార్, బాపనతపురం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు,

## డోన్ పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**పల్లె వెలుగు.ఏప్రిల్ 14** డోన్ పట్టణ పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష మాట్లాడుతూ అంబేద్కర్ దళిత జాతుల వైతాళికుడు వ్యక్తిగా విద్యాధికుడిగా విజయాలు సాధించి వన్నెకెక్కినవాడు. అసెంబ్లీకి ఎన్నికై భారత రాజ్యాంగాన్ని తయారు చేశారు. భారతదేశంలో మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి అంబేద్కర్. ఇలాంటి ప్రత్యేకతలింకా ఎన్నో సంతరించుకున్న మహామనిషి అని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష చెప్పారు. ఈ కార్యక్రమములో డోన్ పట్టణ ఎస్సై శరత్ కుమార్ రెడ్డి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏఈ నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు షేక్ షమీం బేగం , సూర్య పద్మావతి, చాముండేశ్వరి,వడ్డే సుజాత, మాధవి లత బీసీ సంక్షేమ సంఘం డోన్ తాలూకా కన్వీనర్ జయ మనోజ్ కుమార్ వెల్దుర్తి మండల బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ విద్యాదాత కాల్వ ఓం నారాయణ బేతంచెర్ల మండలం బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుటుపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

## కుందారం తండాలో గాలివాన బీభత్సం





**వెల్దండ ఏప్రిల్ 14 :** వెల్దండ మండలంలోని కుందారం తండాలో భారీగా గాలి మరియు ఉరుము మెరుపులతో వర్షం విపరీతంగా రావడం వల్ల ఊళ్లోని చెట్లు మరియు విద్యుత్ స్తంభాలు విరిగిపడడం జరిగింది కరెంటు సరఫరా నిలిచిపోయింది గ్రామస్తులు భయాందోళనకు గురి అయ్యారు అంతేకాకుండా గ్రామస్తులు విద్యుత్ అధికారులు వచ్చి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

## మహానంది మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మహానంది, ఏప్రిల్ 14 పల్లె వెలుగు.:- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని మహానంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉల్లి మధు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య,తెలుగుదేశం పార్టీ మండల యూనిట్ ఇన్చార్జి కాకర్ల శివ,జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున లు అన్నారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహానంది మండలం బుక్కాపురం గ్రామ మజరా పుట్టపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఇదే కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సామేలు,సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు,మండల వైసీపీ కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి కేకును కోసి కార్యకర్తలకు పంచారు.అలాగె గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వైసీపీ నాయకులు పుల్లయ్య యాదవ్ శ్రద్ధాంజలి ఘటించారు.పలు గ్రామాల్లో అధికారులు,స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు,దేశ భక్తులు అంబేద్కర్ అందించిన, రాజ్యాంగ సూత్రాలను గుర్తుచేసుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘ సంస్కర్తగా, మహామేధావిగా, విఖ్యాతుడిగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుగాంచారన్నారు. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని, అంటరాని తనంపై ఎక్కుపెట్టి పదునైన ఆయుధంలా ప్రతిక్షణాన్ని, ప్రతిసందరాన్నీ విశ్లేషిస్తూ, అన్యాయాన్ని ప్రశ్నించడం సమానత్వం కోసం పోరాడడం చేసిన గొప్పవ్యక్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు.దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ సూర్తితో



ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయం



సిరివెళ్ల పల్లె వెలుగు. సిరివెళ్ల. మండల పరిధిలోని గోవిందపల్లిగ్రామంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని బిజెపి నేత డాక్టర్ రామక ృష? పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గోవిందపల్లి గ్రామంలో వున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ రామక ృష?, బిజెపి మండలాధ్యక్షుడు విజయ్ క ృష? దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేత డాక్టర్ రామక ృష? మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భారత జాతికి ఎనలేని సేవలు అందించారని.... ఆయన చేసిన సేవలు సూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని ఆయన అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు



పల్లె వెలుగు. ఏప్రిల్ 14 డోన్ మండలం కొత్తకోట గ్రామం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొత్తకోట ఎస్సీ కాలనీ వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి విజయభాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన అనగారిణ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం క ృషి చేసిన మహానుభావుడు స్వాతంత్ర భారత దేశంలో మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా ఉండి స్త్రీ పురుష విభేదాలు లేకుండా మహిళలకు కూడా సమాన హక్కులు కలిగి ఉండాలని కోరుకున్న ఏకైక వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ కాబట్టి ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను అంబేద్కర్ చరిత్ర పాఠాల రూపంలో చెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్సీ కాలనీ వారు పాల్గొన్నారు.

# మద్రామాయణము ధార్మిక జీవన మార్గదర్శిని



## -మద్రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్

కర్నూలు. ఏప్రిల్ 14 .పల్లె వెలుగు.:యుగయుగాలుగా తరతరాలుగా మానవులందరికీ ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని ప్రబోధించే అదుతే కావ్యం శ్రీమద్రామాయణమని, త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. కర్నూలు శివారులోని గోదాగోకులం నందు నిర్వహించ బడుతున్న శ్రీమద్రామాయణ మహాయజ్ఞంలో భాగంగా శ్రీమద్రామాయణంలోని విభిన్న అంశములపైన ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామీజీ రామాయణ ప్రవచన మహాయజ్ఞాన్ని ప్రారంభించి, రామాయణ వైశిష్ట్యాన్ని, రామాయణం ద్వారా మనం అభివ ృద్ధి పరచుకోవలసిన మానవీయ విలువలను తన అనుగ్రహ భాషణం ద్వారా ప్రబోధించారు. మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతు దేశ కాల ప్రాంతాలకు అతీతంగా సర్వ మానవాళికి ఆదర్శవంతమైన ధర్మ మార్గ ప్రవర్తకునిగా శోభిల్లిన శ్రీరామచంద్రుని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్పూర్తిదాయకంగా ఉన్నదని, ఇంతటి బ ృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదాగోకులం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమద్రామాయణము శ్రీరామ మాత ృమూర్తులు అనే అంశంపై డాక్టర్ మధుసూధనాచార్యులు ప్రసంగించారు. శ్రీరామచంద్రమూర్తిని లోకానికి అందించిన కౌసల్య, శ్రీరామ సేవలో తరించిన లక్షణమూర్తిని అందించిన సుమిత్ర, వనవాసానికి వెళ్లమని నిర్దేశించి శ్రీరామ వైభవాన్ని లోకానికి చాటి చెప్పిన కైకేయి అనే ముగ్గురు మాత ృమూర్తుల వైభవాన్ని వివరించారు. తదనంతరం శ్రీమద్రామాయణము మిత్ర ధర్మము అనే అంశంపై బి. సర్వజ్ఞ మూర్తి ప్రవచించారు. అన్ని ధర్మాల కన్నా స్నేహ ధర్మం చాలా గొప్పదని అలాంటి స్నేహం యొక్క విలువను చాటిచెప్పిన రామాయణం ఎంతో గొప్ప గ్రంథం అని వివరిస్తూ రామాయణంలోని దశరథుడు- రోమపాదుడు, దశరథుడు- జటాయువు, శ్రీరాముడు- గుహుడు, శ్రీరాముడు- సుగ్రీవుడు, శ్రీరాముడు- విభీషణుడు ఇలా విభిన్న వ్యక్తుల మధ్య ఉన్న స్నేహ ధర్మాన్ని వివరిస్తూ వారి స్నేహం సర్వకాలాలకు ఆదర్శనీయమని ఉదాటించారు. రామాయణ ప్రవచన యజ్ఞసంధానకర్తగా, సమన్వయకర్తగా డాక్టర్ తొగట సురేశ్ బాబు వ్యవహరించారు. వారు రామాయణ వైశిష్ట్యాన్ని రామనామ స్మరణ ప్రభావాన్ని వివరిస్తూ రామాయణం సర్వదా శ్రేయోదాయక మార్గ నిర్దేశకమని వ్యాఖ్యానించారు. సాయంత్రం మాదినేని మధుసూధన్ శ్రీమద్రామాయణం- గురు ధర్మం అనే



అంశంపై, హరిబెల్ సీతామహాలక్ష్మి శ్రీమద్రామాయణం - కార్యసాధకుడి లక్షణం అనే అంశంపై, డాక్టర్ కరా?టి చంద్రమౌళిని శ్రీమద్రామాయణం - మానవీయ విలువలు అనేఅంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, త్రిదండి అష్టాక్షరీ బ ృందావన రామానుజ జీయర్ స్వామీజీ, త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు, వికాస తరంగిణి కేంద్ర సమితి అధ్యక్షులు టి. రమేశ్ గుప్త, పాతాలం సుబ్బారావు, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె.వి.సుబ్బారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గోదాపరివారం పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, అనురాధ, లలిత, సునిత, సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల సంరక్షణకు రాజిలేకుండా పనిచేస్తాం.




సిరివెళ్ల పల్లె వెలుగు. శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని సిరివెళ్ల సి.ఐ. దస్తగిరి బాబు తెలిపారు. సిరివెళ్ల సీ.ఐ.గా సోమవారం నాడు సీఐ దస్తగిరి బాబు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు తాను సిరివెళ్ల సి.ఐ.గా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. శాంతిభద్రతల సంరక్షణకు తమ వంతు క ృషి చేస్తానని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల ఉక్కు పాదం మోపుతానని తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ద ృష్టికి తీసుకుని రావాలని సీ.ఐ.దస్తగిరి బాబు వివరించారు. సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించి సందర్భంగా సిరివెళ్ల ఎస్.ఐ. పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ సి.ఐ.గా పనిచేసిన వంశీధర్ ను వి.ఆర్. కు బదిలీ చేయడం జరిగింది.

# బిఆర్ అంబేద్కర్ గారి స్పూర్తితో మతోన్మాదాన్ని ఎదుర్కొని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం.

కొత్తపల్లి- పల్లె వెలుగు. మతోన్మాద శక్తులు భారత రాజ్యాంగం పైన లౌకిక తత్వం పైన ప్రజల హక్కుల పైన దాడులకు పాల్పడుతున్న క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూర్తితో మతోన్మాదాన్ని ఎదుర్కొని రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పెద్ద గుమ్మడా పురం గ్రామ సర్పంచ్ నక్క విజయకుమార్ రైతు సంఘం నాయకులు జి దాసు అన్నారు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సింగరాజుపల్లి, శివపురం గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు దేశ ప్రజలందరికీ సమానమైన హక్కులను రాజ్యాంగం ద్వారా ప్రసాదించారు రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయాన్ని మత స్వేఛను లౌకిక తత్వాన్ని రాజ్యాంగంలో పొందుపరిచాడు మన దేశంలో మతోన్మాద శక్తులు భారత రాజ్యాంగం పైన లౌకిక తత్వం పైన ప్రజల హక్కుల పైన దాడులకు పాల్పడుతున్నారు భారత రాజ్యాంగం మాకు అక్కర్లేదని బాహాటంగానే ప్రకటిస్తున్నారు లౌకికత్వం అనే పదం బూతుగా మార్చేస్తున్నారు సనాతన ధర్మం పేరుతో మైనారిటీలు దళితులు గిరిజనులు మహిళల హక్కుల పైన దాడులకు పాల్పడుతున్నారు ఈ మతోన్మాద శక్తులకు పాలకవర్గాలు అండగా నిలుస్తున్నాయి ఇలాంటి తరుణంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు దళిత, బహుజనులు మైనార్టీలు



లౌకికవాదులు మేధావులు అభ్యుదయవాదులు ఐక్యంగా అంబేద్కర్ మనకు ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎన్ దాసు పి.ఏసన్న దేవకుమార్ మాజీ ఎంపిటిసి శేఖర్ గోపాల్ ఓబులేసు గిరిబాబు కళ్యాణ్ రవిశంకర్ శ్రీనివాసులు హరిత చంద్రకళ శాంతమ్మ అన్నమ్మ నాగమ్మ మరియమ్మ ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



మద్రిపాడు ఏప్రిల్ 14 పల్లె వెలుగు. మద్రిపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను తలచుకొని తోటి రెవెన్యూ సిబ్బంది తో ఆయనను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని

### పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి



కర్నూలు పల్లె వెలుగు....పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించిన బయో మెడికల్ వేస్ట్ ఎప్పటికప్పుడు తరలించి అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆస్పత్రిలో శానిటేషన్ బాగా చేయాలని, లేకపోతే రోగాలు తిరగబెట్టే అవకాశం ఉందని తెలిపారు..సెక్యూరిటీ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు..పరిశుద్ధ ఆసుపత్రిలోని అన్ని ప్రదేశాలలో శుద్ధమైన త్రాగునీరు మరియు వాడుకోవటానికి నీరు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో చేసే ఆరోగ్య పరీక్షల వివరాలు, రిపోర్ట్ లను వెంటనే రోగులకు అందించే చర్యలు తీసుకోవాలని, వారు వెంటనే వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది లేకుండా వీలైతే వాట్సప్ మెసేజ్ ద్వారా రిపోర్టులు తెలియజేయాలని కోరారు. మార్చురీ లో తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.. ఆసుపత్రికి పేదలు ఎక్కువగా వస్తుంటారని, ఎక్కడ ఏ విభాగం ఉంది, ఎక్కడకు వెళ్ళాలి అనే విషయాలను గైడ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు..

## బహుజనుల కోసం అనునిత్యం తపించిన మహానేత అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా భూమా.

### టిడిపి స్టేట్ వారియర్ నేత యు వి సుబ్బయ్య



శిరివెళ్ల :- భారతదేశవ్యాప్తంగా సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వెనుకబాటుతనాన్ని అనుభవిస్తూ పేదరికంతో మగ్గిన బహుజనుల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనునిత్యం బాబాసాహెబ్ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పరితపించారని తెలుగుదేశం పార్టీ స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య మరియు కెసి కెనాల్ టీసీ మెంబర్ కొత్తపేట జక్రియ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని పెద్దమ్మమోరి సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు .

**ఈ సందర్భంగా ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ**


**బహుజన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ స ృష్టికర్త** అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత డాక్టర్ అంబేద్కర్ గారు అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలను శిరివెళ్ల మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం ఒక గర్వకారణం అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు అందించిన ఘనత అల్లగడ్డ నియోజకవర్గంలో ఒక భూమా కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఆ మహనీయుడు కలలు కన్నా ఆశయం కోసం నేటి శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారు మరియు భూమా కుటుంబం నిరంతరం పరితపిస్తూ పేదరిక నిర్మూలన కోసం క ృషి చేస్తున్నారని ఉల్లి వెంకటసుబ్బయ్య కొత్తపేట జక్రియా తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానం కొనసాగిస్తా మహనీయుని ఆశయాలకు అనుగుణంగా అభివ ృద్ధి సంక్షేమం స్వేఛ్ఛ సౌభ్రతత్వం అలవర్చుకొని అట్టడుగున ఉన్న ప్రజల అభివ ృద్ధికై ప్రతి ఒక్కరూ పరితపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత సూర రామ, కొత్తపేట బ్రదర్స్ ఫారుక్ ఆరిఫ్ బాషా ఉల్లి గురు ప్రసాద్, అల్లా బకాస్ ఉల్లి రామ గుర్రప్ప చాకలి మద్దిలేటి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించిన వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి.



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 పల్లె వెలుగు...ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జన్మదిన వేడుకలను వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి గారు,మాజీ జెడ్పిటిసి జై రుద్రమదేవి అశోక్ వచ్చి పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %ఛాూజూ% చైర్మన్ ఎర్రబెల్లి గోపాలరావు మాజీ సర్పంచులు గట్టు కుమార్ జ్ఞానేందర్ సామర్ల రాజమౌళి మాజీ ఎంపిటిసిలు జనగామ రవీందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీను సీనియర్ నాయకులు తాండ రమేష్ పెరుక కోటేశ్వరరావు అన్నా రవి జాగ ృతి జిల్లా నాయకులు అంతటి రాము గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మంత్రాలయం, ఏప్రిల్ 14, న్యూస్) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 134వ ,జయంతి సందర్భంగా మంత్రాలయంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డిటిఓ భాస్కర్ , ఎంపిడివో రాధ , డిఎల్పిఓ నూరుజాహన్ , ఈఆర్డీఓ ప్రభావతి , సిబ్బందితో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నిళులర్పించారు. అలాగే బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రాలయం అంబేద్కర్ దళిత యువజన సంఘం నాయకులు ఏబు , కయ్యూన్ , పేతురు , ప్రభుదాస , ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేపాల్ , జిల్లా ఎరుకల హక్కుల పరిరక్షణ సమితి సంఘం జిల్లా అధ్యక్షులు ఎరుకల వీరేష్ ,అలాగే బహుజన సమాజ్ పార్టీ ల ఆధ్వర్యంలో, వేరు వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు ప్రత్యేక వాహనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి చిన్నారులు కోలాటాలు , యువకులు న ృత్యాలు మధ్య పుర వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మంత్రాలయం అధికారులు ,ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కేవీపీయస్, నాయకులు అనిల్ , బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.



కేసముద్రం, ఏప్రిల్ 14 పల్లె వెలుగు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామనర్సయ్య, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్. నర్సింహారాజు తో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వెంకట్రామనర్సయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించినపుడే, రాజ్యాంగ ఫలాలు అందరికీ అందుతాయన్నారు. బడుగు బలహీన వర్గాల సూర్తి ప్రధాత అంబేద్కర్ అడుగుజాడల్లో అందరూ నడవాలన్నారు.

# కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలి

## ఆస్పత్రి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్

కర్నూలు, పల్లె వెలుగు....కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు..ఆస్పత్రిలో రోగుల కందించే అన్ని సేవలు ఆన్లైన్ అయ్యే విధంగా కంప్యూటరైజ్డ్ చేయాలని మంత్రి ఆదేశించారు.. ఇండెంట్స్ ఇంకా మాన్యువల్ గా ఉంటున్నాయని, ఏదీ ఆఫ్ లైన్ లో ఉండకూడదని, ప్రతి ఒక్క సేవ ఆన్లైన్ చేయాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు.. ఆస్పత్రిలో చేపడుతున్న అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి %ఖజూఎంఱఎ% అధికారులను ఆదేశించారు. అత్యవసర విభాగాలకు సంబంధించిన నిర్వహణ పనులన్నీ కాంప్రహెన్సివ్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ (%జవీజ%) కింద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లిఫ్టులు, జనరేటర్లు తదితర పనులన్నీ సీఎంసి కిందకు తీసుకోవాలని మంత్రి సూచించారు..ఏ పరికరాలైనా (%జవీజ%) కింద ఉండే విధంగా కొటేషన్ లు తీసుకోవాలని, తద్వారా నిర్వహణ బాగుంటుందని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో 24 గంటలు పవర్ ఉండేలా, కరెంట్ పోయిన వెంటనే కరెంట్ వచ్చే విధంగా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు..ఆస్పత్రిలో సూచిక బోర్డులను తెలుగు, ఇంగ్లీష్ రెండింటిలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు..

హాస్పిటల్లో ఒక బ్లాక్ నుంచి ఇంకో బ్లాక్ వెళ్లేటప్పుడు, అస్తవ్యస్తంగా లేకుండా, ఒక క్రమ పద్ధతిలో ఉండే విధంగా డిమార్కేషన్ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు..ఆస్పత్రి లో పందుల బెడద పై చర్యలు తీసుకోవాలని, ఇంతకుముందే పోలీస్ అధికారులను ఆదేశించామని, సంబంధించిన వారిని పిలిపించి మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీస్ అధికారిని ఆదేశించారు..ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు హాస్పిటాలిటీ కూడా బాగుండాలని, రోగులను రిసీవ్ చేసుకోవడం, వారిని గైడ్ చేయడం వంటి సేవలను అందించేందుకు ఇందుకోసం మెడికల్ స్టూడెంట్స్ సహకారం తీసుకోవాలని మంత్రి సూచించారు.. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తరచూ ఆసుపత్రిని సందర్శించి, రోగుల వైద్య సౌకర్యాలు, వసతుల కల్పన పై ద ృష్టి పెట్టి, వైద్యాధికారులకు తగిన సూచనలు చేయాలని మంత్రి సూచించారు.. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, ఇతర వైద్యుల పోస్టులను వేగవంతంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. సెప్టెంబర్ లోపు ఆసుపత్రిలో వైద్య సేవలన్నీ ఆన్లైన్ కావాలన్నారు.. సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ నిర్వహణ కు సంబంధించి ఔట్ సోర్సింగ్ లో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఆస్పత్రికి సంబంధించిన సివిల్, ఎలక్ట్రికల్ పనులను వేగవంతం చేయాలని ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిర్వహణ పనులను నిర్వహించేందుకు ప్రతి రెండు బ్లాక్ లకు ఒక ఎలక్ట్రీషియన్ ను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్ పాడు కాకుండా ప్రొటెక్షన్ కవర్ ను ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వంద ఎకరాల్లో ఆస్పత్రి ఉన్నా పార్కింగ్ ఏర్పాటు చేసుకోలేకపోతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.. 5,6 తరగతులుగా విభజించి పార్కింగ్ ను క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆసుపత్రిలో సరైన పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల, ఆసుపత్రి బయట ట్రాఫిక్ తగ్గిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు..అలాగే ఆస్పత్రి కి మరో గేటు ఏర్పాటు ఏర్పాటు విషయంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. ఆసుపత్రి సూపరిండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్



అధికారులు కమిటీ గా ఏర్పడి ఆస్పత్రి గేటు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. స్ట్రెచర్ బాయ్స్, ఆస్పత్రిలో మ్యాన్ పవర్ నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని %ఱవీజు% ని కోరారు.. ఆసుపత్రిలో విశ్రాం సదన్ ఏర్పాటుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ముందుకు వచ్చిందని, సి ఎస్ ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని, ఈ ఐదు సంవత్సరాలు ఆసుపత్రి అభివ ృద్ధి కి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆసుపత్రిలో పాముకాటు, కుక్క కాటుకు మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో మందులు ఇచ్చే ఫార్మసిస్టుల సంఖ్యను పెంచి, అక్కడ ఎక్కువమంది క్యూలో ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు ఎక్కువగా ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్ కి వెళ్లే అవసరం ఉంటుందని, అక్కడకు వెళ్లినప్పుడు తాము గమనించింది ఏమంటే, అసలే ఆత్మీయులు చనిపోయి బాధతో ఉంటారని, కూర్చోవడానికి కూడా సౌకర్యాలు లేని పరిస్థితి ఉందని ఎంపీ తెలిపారు.., అక్కడ షెడ్స్,బెంచ్ లు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు..ఆసుపత్రిలో కేవలం ఒక క్యాంటీన్ ఉందని, మరి కొన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 100 ఎకరాల ఆసుపత్రి పరిసరాలను చెట్లను బాగా పెంచి వాతావరణం ఆకుపచ్చగా మరియు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు, సదుపాయాలు గురించి ఢిల్లీలో మాట్లాడవలసిన విషయాలు ఉంటే తెలియచేస్తే అక్కడ మంత్రులు, అధికారులతో మాట్లాడి, తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని ఎంపీ పేర్కొన్నారు.

# ఘనంగాబి ,ఆర్ ,అంబేద్కర్ 134వ జయంతి



దొర్నిపాడు ఏప్రిల్ 14 పల్లె వెలుగు. మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను తాసిల్దార్ సుభద్ర, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ,ఈ సందరరేగా తాసిల్దార్ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి న్యాయ కోవిదులు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా యావత్ భారతదేశానికి ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘన నివాళు లు అర్పిస్తున్నామన్నారు, అణగారిన వర్గాల కోసం నిరంతరం క ృషి చేసినమహానుభావుడు బహుముఖ ప్రజ్ఞాశాలి సంఘసంస్కర్త అయిన బాబా సాహెబ్ భీమ్ రావుఅంబేద్కర్ జయంతి సందరరేగా ఆయనకు శతకోటి వందనాలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సాంబశివుడు ,నాగేష్ ,సర్వే గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఓబులేసు ,జూనియర్ అసిస్టెంట్ గోవిందు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# డోన్ లో దొంగ ఫోన్లో ముఠా అరెస్ట్

## 52 దొంగ ఫోన్లు , 40 లీటర్ల గుడుంబా కార్ సీజ్





పల్లె వెలుగు. ఏప్రిల్ 14 కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనల మేరకు, డోన్ డీఎస్పీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణ లో డోన్ పట్టణ సిఐ జి. ఇంతియాజ్ భాషా, ఎస్సై నరేంద్ర కుమార్ మరియు సిబ్బంది సమాచారం మేరకు ఆదివారం సాయంత్రము డోన్ పట్టణం లో శ్రీ రామ్ నగర్ లోని శ్రీ సుధ స్కూల్ జంక్షన్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా కింద తెలిపిన ముద్దాయిలు మారుతి సుజుకి %జుతీఅస్త్రు% కార్ రిజిస్టర్ నెంబర్ %ూూ 29 దీఔ% 2589 నందు అక్రమంగా తరలిస్తున్న దొంగలించిన 52 మొబైల్ ఫోన్లు మరియు 40 లీటర్ల నాటు సారాయి నీ, కారు ను సీజ్ చేసి ముద్దాయిలను అదుపులో తీసుకోవడం జరిగింది. ముద్దాయిలు డోన్ పట్టణానికి చెందిన వారు, వారి పేర్లు నగనూరి వంశీ , 25 %ఎతీం%, తండ్రి: %శ్రీఖ్వ% రవి కుమార్. హాజీవలి ఏ అజ్జు , 26 సం, తండ్రి: షేక్ లాల్ భాష. నగనూరి వసంత , 23 సం.. లు ఒక మైనర్ బాలుడు. ముద్దాయిలు అందరిని సోమవారం రిమాండ్ కు పంపడం జరుగునని పోలీసులు తెలిపారు.

# డోన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి



పల్లె వెలుగు. ఏప్రిల్ 14 డోన్ పట్టణ ము నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ స ృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని కాంగ్రెస్ పార్టీ డోన్ అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతదేశ భగవద్గీత గ్రంథాన్ని ఎంత పవిత్రంగా పూజిస్తారో మన భారత రాజ్యాంగాన్ని కూడా అంతే పవిత్రంగా పూజించినప్పుడే దళిత బహుజనులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి మనమిచ్చే నిజమైన ఆత్మగౌరవం అని ,ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు తీసివేయాలని ప్రయత్నం చేస్తున్నదని, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేయడం వెనుక ఒక కుట్ర కోణం ఉందని ఉన్న రిజర్వేషన్ల ను బడుగు బలహీన వర్గాలకు దూరం చేయాలని ,రాజ్యాంగాన్ని పరిరక్షణ చేయాలని కావున దళిత ,గిరిజన,బహుజలు, మైనారిటీ లందరు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలైన బోధించు,సమీకరించు, పోరాడు అనే వాటి కొరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలనీ, వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పి. జీవన్ బాబు,డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, డిసిసి కార్యదర్శి ఆర్. గోపినాథ రావ్,డోన్ మండల అధ్యక్షులు పఠాన్ హుస్సేన్ బాషా,బేతంచెర్ల మండల అధ్యక్షులు ధోన్ రామాంజనేయులు,యువ భారత్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి జి నాగరాజ్,కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు అద్యక్షుడు హనుమాన్,మండల ఉపాధ్యక్షులు పి.సురేష్ ఏం ఆర్ పి ఎస్ డోన్ మండల అధ్యక్షులు జే.సంజీవ, నాయకులు సుధాకర్, జి.మనోజ్, జే.బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి స్వేఛగా జీవించేలా హక్కులు కల్పించిన మహనీయులు "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ "

## విజ్జి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.





నందికొట్కూరు ఏప్రిల్ 14( పల్లె వెలుగు. ) అంటరానితనం కుల నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటాలను చేస్తూ దేశంలో నివసించే ప్రతి వ్యక్తికి స్వేఛ సమానత్వం సౌభ్రతత్వాలను హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి స్వేఛగా జీవించేలా చేసిన గొప్ప మహనీయుడు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ కొనియాడారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందరరేగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి, ప్రేమ్ రాజ్, రామక ృష? మాదిగల ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా వారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాండ్ వెంకటేశ్వర్లు, అయ్యన్న, రాము, గనేట్ మహేష్, దిలీప్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశం గర్వించే మహనీయుడు అంబేద్కర్

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



బద్వేల్ ఏప్రిల్ 14 పల్లె వెలుగు. బద్వేల్ రూరల్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి అన్వేష్, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి వెంకటేష్ మాట్లాడుతూ దేశానికి దిక్సూచిలా రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మన దేశం గర్వించే నేతగా ప్రజల హ ృదయాలలో నిలిచిపోయారని అన్నారు. సోమవారం నాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ సామాజికన్యాయం స్వేచ్ఛాయుత సమాజంలోనే బడుగు బలహీనవర్గాల సంక్షేమం సాధ్యమని ఆ మహాశయుడు భావించారని తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాల్సి ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని, ఆయన వేసిన బాటలో అందరూ నడవాలనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి అన్వేష్, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి వెంకటేష్, గోపవరం మండల కార్యదర్శి నరసింహ,యు రత్నయ్య,బద్వేల్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి ఓబులేసు వ్యవసాయ కార్మిక మహిళా సంఘం బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఎం సుబ్బలక్ష్మి కార్యకర్తలు మరియమ్మ మేరమ్మ సుబ్బమ్మ యానాదయ్య మహేశ్వరయ్య ఎల్లయ్య సరోజినమ్మ లక్ష్మీదేవి బాల నరసింహులు స్వప్న తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీ అధిష్టానం మేరకు అబ్సర్వర్ మురళి గారి అధ్యక్షతన పార్టీ సంస్థాగత కమిటీ ఏర్పాటు లో పాల్గొన్నా మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎ న్. రాఘవేంద్ర రెడ్డి గారు.

మంత్రాలయం పల్లె వెలుగు. ప్రతినిధి: ఇంచార్జ్ గారు కూడా ప్రతి కార్యకర్త ఆర్థికంగా బాగుపడాలానే సంకల్పం తోనే ముందుకు పోతున్నారు.:- అబ్సర్వర్ దేవెళ్ళ మురళి గారు. కష్టపడినా కార్యకర్తల పేర్లను గుర్తించి మండల కమిటీలో చేర్చే బాధ్యత మండల నాయకులదే :- ఇంచార్జ్ గారు. కొద్దిరోజులు కింద యాక్సిడెంట్ లో చనిపోయిన కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్ గారి సోదరుడు ప్రహ్లాద్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ గారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ వడ్డే దేవేళ్ళ మురళి అధ్యక్షతన పార్టీ సంస్థాగత కమిటీ ఏర్పాటులో పాల్గొన్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు.అబ్జర్వర్ గారు మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారిని కమిటీ లో చేర్చే బాధ్యత మండలం నాయకులు అంటూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలే మన లక్ష్యం అని మినీ మహానాడు జరిగే లోపు మండల కమిటీలను పూర్తి చేయండి అని నిర్దేశించారు. అనంతరం ఇంచార్జ్ గారు మాట్లాడుతూ ప్రతి బూత్, యూనిట్,క్లస్టర్ ఇంచార్జ్ కమిటీలను బలంగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎంతైనా మండల నాయకులు పైన ఉందని,అలాగే పార్టీ కోసం పనిచేసిన ప్రతి గ్రామ కమిటీలో ఉన్న వాళ్ళని మండల కమిటీకి, మండల కమిటీ లో ఉన్న వాళ్ళని నియోజకవర్గ కమిటీకి, నియోజకవర్గ కమిటీ లో ఉన్న వాళ్ళని జిల్లా స్థాయి కమిటీకి పంపించే బాధ్యత నేనే తీసుకుంటాను అంటూ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు చూడి ఉలిగయ్య గారు,ముత్తురెడ్డి గారు పల్లెపాడు రామిరెడ్డి గారు,%ూాజ% చైర్మన్ టిప్పు సుల్తాన్ గారు,బసలదొడ్డి ఈరన్న గారు,వక్రని వెంకటేష్, జ్ఞానేష్ గారు, నాడిగినేని తాయన్న, చింతలగేని నర్సిరెడ్డి గారు,అరివిలి



వీరేష్,చూడి సురేష్ నాయుడు గారు,తోవి రామక ృష?,అడివప్ప గౌడ్ గారు, వెంకటపతి రాజు గారు, రామలింగ,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ గారు, %=%.లక్ష్మయ్య,నాడిగినేని అయ్యన్న,హనుమంతు రెడ్డి, నల్లమల విజయ్, యేసేబు,వరదరాజు గారు,అశోక్ రెడ్డి,గోపాల్ రెడ్డి, రాజానందన్,మాలపల్లి లక్ష్మన్న మరియు టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చుంచులూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



మద్దిపాడు ఏప్రిల్ 14 పల్లె వెలుగు.: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను చుంచులూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా గ్రామస్తులందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందరరేగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమనీ,బడుగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి జన్మించిన కారణజన్ముడనీ,భారత రాజ్యాంగాన్ని అదుతేంగా తీర్చిదిద్దిన మహనీయుడనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు, గంగపాలెం, రాజుపాలెం, కొత్తపల్లి,పడమటి నాయుడు పల్లి,అనంతపురం తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి.

బేతంచెర్ల ఏప్రిల్ 14( పల్లె వెలుగు. భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, పేద వర్గాల ఆశా జ్యోతి,న్యాయ కోవిదుడు,మానవ హక్కుల పరి రక్షకుడు, సాంఘిక అసమానతలపై పోరాడి విజయం సాధించిన దీరుడు, పీడిత వర్గాల విముక్తి దాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా, బేతంచెర్ల మండలం లోను మరియు పట్టణం లోని ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు,వివిధ ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు కదలి వచ్చి, పూలమాలలువేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పట్టణం లోని దుర్గా పేటలో,దుర్గా యూత్ కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ భారీ చిత్ర పటంతో,డీజే సౌండ్ తో ఆనంద, ఉత్సాహ,భరితంగా ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుర్గా పేట యూత్ కమిటి నాయకులు జొల్లు మధు సూధన్,బొద్దుల రమేష్, ఎం.నరేంద్ర,జె.తిమ్మయ్య,వై.శివ,ఆనంద్ తదితరులు దుర్గాపేటలో భారీ ఊరేగింపు నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల మండల కార్యాలయంలో తహశీల్దార్ ప్రకాష్ బాబు%ఱ% రెవెన్యూ సిబ్బంది, బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయంలో చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, కమిషనర్ హరిప్రసాద్ %ఱ% సిబ్బంది,బిజెపి నాయకులు ఆంజనేయులు,అశ్వర్థ నారాయణ నాగ మోహన్ రెడ్డి,చంద్ర నాగేశ్వరప్ప వెంకట క ృష?, కౌశిక్, మణికంఠ లక్ష్మీ నారాయణ ధర్మారెడ్డి, బి. మద్దిలేటీ స్వామి చంద్ర మోహన్, టైలర్ రాముడు, శ్రీనివాసులు,మల్లిఖార్జున, సుధీర్, రమణ రామస్వామి,సుబ్రహ్మణ్యం, గౌరీ భరత్ కుమార్ రెడ్డి, నాగేశ్వర రావు, ఆడ్వకేట్ నందిపల్లె నారాయణలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు మాట్లాడుతూ తీసుకెళ్లడమే అంబేద్కర్ కు మనం అర్పించే నివాళి అని అన్నారు. భారత రాజ్యాంగం ఉన్నంత వరకు అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు నిలిచి ఉంటాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఎన్నా భార్గవ్, మధు శేఖర్, షేక్షావలి చౌదరి, రామ్ గోపాల్, రూబెన్, మేకల నాగరాజు, రాజయ్య, జెల్ల శ్రీనివాసులు తదితరులు,అలాగే గొర్మానుకొండ గ్రామ సభలో సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు.డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళడమే మన కర్తవ్యం అని అన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బనగానపల్లె ఏప్రిల్ 14 పల్లె వెలుగు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కేడెం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బనగానపల్లె పట్టణంలో అవుకు మెట్ట వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలవేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం అయినది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సింగరి గాళ్ళ ఓబయ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహమును నిలబెట్టుట కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత లు తీసుకోవాలని వారు. కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుకు మండల మాల మహానాడు ఇన్చార్జి పి. బాల మద్దయ్య కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు బందెల చిన్న కంబయ్య సంజామల మండల అధ్యక్షులు దేవపుత్ర ఎర్రగుడి చిన్న రాయుడు జిల్లా కార్యదర్శి కార్యకర్తలు పి సుబ్బయ్య జర్మయ్య వెంకటేశ్వర్లు ఏపీ మాల మహానాడు డివిజనల్ సెక్రెటరీ తిరుపేలు ఎనకండ్ల పుల్లయ్య రవి ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పూలరాజు మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ రిపోర్టర్ మధు మాదిగ ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు

# ఆత్మకూరు పాత బస్టాండులో అంబేద్కర్ కు.... ఘన నివాళులు

**ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎస్పీ రామాంజి నాయక్....**
**అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో ఘన నివాళులు...**
**ఆకట్టుకున్న గిరిజన మహిళల నృత్యం....**
**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు...**

ఆత్మకూరు ఏప్రిల్ 14 పల్లె వెలుగు. ఆత్మకూరు పాత బస్టాండ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎస్పీ రామాంజి నాయక్, డాక్టర్ ఏ రాయుడు, ఎస్ కే యూనివర్సిటీ ప్రొఫెసర్ పి సుదర్శనం మొదలగువారు హాజరయ్యారు. కార్యక్రమం ముందుగా విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో ఘన నివాళులు అర్పించడం అయినది. కార్యక్రమాలు సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత జాతి ముద్దుబిడ్డ, దళిత బాంధవుడు, దళిత జాతి విముక్తి ప్రదాత ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి జీవికి ప్రాణం పోసి వారికి హక్కులు బాధ్యతలు తెలియజేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, మానవత్వం అంటే ప్రజలందరూ సమానమని, అందరూ సమాన హక్కులు కలిగి ఉండాలని, స్వాతంత్రం రాని రోజుల నుండి కాక స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా మానవత్వం గురించి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. సామాజిక న్యాయం ,మహిళా సాధికారత సాధించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళు లర్పించిన వాళ్ళం అవుతాం అని అన్నారు. ఆర్థిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన కృషి వల్ల లక్షలాది మంది బడుగు, బలహీన వర్గాలకు, ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్లు, రాజకీయాలు అవకాశం కూడా ఆయన కృషి వల్లనే అని గుర్తించాలని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. అనంతరం గిరిజన మహిళలు వేసిన నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యాసరచన పోటీలలో విజయం సాధించిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ రాజు మాల మహానాడు జిల్లా నాయకులు మురహరి మల్లయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి భాష పోగులదరగయ్యా టిడిపి మండల అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష మాల మహానాడు జిల్లా కార్యదర్శి సగినాల రవికుమార్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళ చింతలయ్య ఎం సుధాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎం బుజ్జన్న నాగయ్య దేవ సహాయం మాల మహానాడు నాయకులు క్రిస్టఫర్ రాఘవేంద్ర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య కార్యదర్శి శ్యామ్ మొదలగు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అయినది ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్లు మెప్మా మహిళలు గ్రామాల నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు



## సెక్యులరిజాన్ని కాపాడాలి : వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి.



నందికొట్కూర్ ఏప్రిల్ 14( పల్లె వెలుగు. ) వక్ఫ్ బోర్డు సవర? బిల్లు ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించేలా చేయడానికి తప్పు పడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే లబ్ధి వెంకటస్వామి వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమస్య మాత్రమే కాదని , అన్ని వర్గాల ఆస్తులు దోచుకుని బడా కార్పొరేటర్లకు దోచిపెట్టె చర్యాని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి విమర్శించారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో ముస్లిం మైనార్టీ సంఘాలు, మరియు ప్రజా సంఘాలు మైనార్టీ నేత దౌలత్ భాషా ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈద్గా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. నిరసన ర్యాలీలో భాగంగా కేజీ రహదారిపై ముస్లిం సోదరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి “వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలని కోరుతూ దువా చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు , వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి ఎన్డీఏ ప్రభుత్వం నేడు పార్లమెంట్లో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టడంపై భారతదేశ లౌకిక ప్రజాస్వామ్య దేశమని , ఏ మతానికి కులానికి సంబం ధించినదనీ కాదన్న విషయం బిజెపి ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడ తామని వారు హెచ్చరించారు. అనంతరం వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లబ్బీ వెంకటస్వామి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మహ నీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రజలు వామపక్షా సంఘాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**-జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య**



మంత్రాలయం, ఏప్రిల్ 14 న్యూస్ : ప్రపంచ మేధావి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జై భీమ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిక్కం జానయ్య, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి ఆల్ ఫ్రెడ్ రాజు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు పురస్కరించుకుని జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే కాదు యావత్ ప్రపంచానికే ఆయన మార్గదర్శి అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర వర్గాల వారు ఈ రోజు స్వేచగా ఉన్నామంటే అది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కారణం అని అన్నారు. ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న, ఏసేపు ,రత్నం, అనిల్, మారెప్ప, యోహాను,గోపినాథ్, దేవదాసు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప సంస్కరణవాది

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి బీసీ జనార్దన్**



బనగానపల్లె ఏప్రిల్ 14పల్లె వెలుగు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్త. మాత్రమే కాదని ఆయన ఒక గొప్ప సంఘసంస్కర? వాది అని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సూర్తితోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులకు పెద్దపీట వేస్తున్నారని గతంలో మన ఉమ్మడి రాష్ట్ర స్పీకర్ గా పనిచేసిన బాలయోగి, ప్రతిభా భారతి మరియు ఇప్పుడు హెూం మంత్రిగా ఉన్నటువంటి అనితకు అంబేద్కర్ ఆశయ సూర్తితోనే పదవులు అప్పజెప్పారని తెలిపారు. అంబేద్కర్ గొప్ప మానవతావాది సంఘసంస్కర్త, రాజ్యాంగ రూపకర్త అని మన దేశమే కాక ప్రపంచ దేశాలు కూడా గుర్తించాయని తెలిపారు. ఆయన ఆశయ సూర్తితోనే సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలను ఉద్ధరించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు

## ఆదర్శప్రాయమైన భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

**దాసి సుధాకర్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్**



నందికొట్కూరు ఏప్రిల్ 14(పల్లె వెలుగు. ) భారతదేశం పరాయి పాలన నుండి విముక్తి పొంది పరిపాలన సౌలభ్యం కొరకు చక్కటి ఆదర్శవంతమైన దృఢమైన భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , ఆయన రచించిన రాజ్యాంగం అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని టిడిపి ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, టిడిపి పార్టీ రాష్ట్ర నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్బాషా , రావుఫ్, లాలుప్రసాద్,అహమ్మద్మీయ్య, టిడిపి నాయకులు సప్లయర్ సత్యనారాయణ, నాగేశ్వరరావు, మరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించిన పీఆర్టీయు నాయకులు,



ఆత్మకూరుఏప్రిల్ 14 పల్లె వెలుగు. , ఆత్మకూరు పట్టణంలో %ూ=ఖ% నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష అధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న %ణతీ. దీ.=%. అంబేద్కర్ గారి 134 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక పాత బస్టాండ్ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భారత దేశ సార్వభౌమత్యం, సమగ్రత, భిన్నత్వంలో ఏకత్వం ఆయన రచించిన రాజ్యాంగం వల్లే సాధ్యమని ప్రతి భారతీయుడు రాజ్యాంగం పట్ల నిజమైన ప్రేమ గౌరవం కలిగి ఉండాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూ=ఖ% రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం, రాష్ట్ర కార్యదర్శి పి నూర్ మొహమ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె హుస్సేన్ సాహెబ్, దామరేకుల రవి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఆత్మకూరు, కొత్తపల్లె, పాములపాడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి ప్రదీప్ కుమార్, జి హనుమంతు, సయ్యద్ కలిముల్లా, సి శ్రీనివాసులు, పి హరినాథ్ బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు షఫీఉల్లా, ఖాజా , రఫీక్ పాల్గొన్నారు.

## కుప్పం ఆర్టిసి డిపోలో అంబేద్కర్ జయంతి



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు. ) ఏప్రిల్ 14 : కుప్పం ఆర్టీసీ డిపో ఎన్ఎంయుఏ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం కుప్పం డిపో అధ్యక్షులు ఎస్ మునుస్వామి, కుప్పం డిపో కార్యదర్శి ఈ జైపాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంటరానితనం పూర్తిగ నిర్మూలించిన ఘనత అంబేద్కర్ కే చెందుతుందన్నారు. భారతదేశ రాజ్యాంగం ఉన్నంతకాలం మన గుండెల్లో అంబేద్కర్ జీవించి ఉంటారన్నారు. సామాజిక న్యాయం కోసం, సమానత్వం, ఆత్మగౌరవం వంటివి అంబేద్కర్ ను సూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిపో నాయకులు టి. హరిబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ డైరీలు ఆవిష్కరణ చేశారు. అంబేద్కర్ జయంతి సభలో జిల్లా అధ్యక్షులు ఏ వేలు, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి మునియప్ప, డిపో అధికారి ఆర్ పి ముత్తు, ఎం చంద్ర నాయక్, హరిబాబు, వెంకటయ్య, అన్నా దొరై, సి భాస్కర్, ఎల్లు స్వామి, విజయ్ కుమార్, సురేష్ కుమార్, ప్రసాద్, రమణ, టీ జగ్గయ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమే అట్టడుగు వర్గాలకు చట్టసభల్లో స్థానాలు.

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**



నందికొట్కూరు ఏప్రిల్ 14 ( పల్లె వెలుగు. ) సమాజంలో అట్టడుగుర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ నేతలు నాటి సమాజంలో స్వేఛా సమానత్వం లేక ఆర్థిక వెనకబాటుతనంతో చట్టసభల్లో ప్రవేశించడానికి వీలు లేని పరిస్థితి ఉండేదని అలాంటి దయనీయ పరిస్థితులలో దేశంలోనే ప్రజలందరికీ స్వేఛా సమానత్వం హక్కులను కల్పిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలు చట్టసభల్లోకి ప్రవేశించేలా అవకాశం కల్పించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , ఆయన కృషి ఫలితమే నేను ఎమ్మెల్యే హెూదాలో ఉన్నానని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం పట్టణంలోనే ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ ఎమ్మెల్యే గీత జయసూర్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని , మున్సిపల్ కౌన్సిలర్ మరియు టిడిపి సీనియర్ నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ భారతదేశ పరిపాలనకు చక్కటి దృఢమైన ఆదర్శ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాజ్యాంగ రచనకు ఆయన చేసిన కృషిని వివరించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగం ద్వారా అన్ని హక్కులు కల్పిస్తూ ప్రతి పౌరుడు సమాజంలో సమానంగా జీవించేలా రాజ్యాంగ రచన చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయం లో జయంతి వేడుకలు



అనంతపురం అర్బన్ ఏప్రిల్ 14పల్లె వెలుగు. ప్రతినిధి అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్134వ జయంతి వేడుకలు నిర్వహించారు. దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు నిరూపమని కొనియాడారు.

ఎందరో మహానుభావులు అందరికి వందనాలు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి. విజ్ఞాన ఖ్యాతిగా గౌరవింపబడ్డ చదువుల మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**జనసేన ఇన్చార్జ్ ఇరిగేల రాంపుల్లారెడ్డి**




ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 14 పల్లె వెలుగు. ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ తాలూకా కార్యాలయంలో సోమవారం నాడు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మార్గ నిర్దేశకుడు, భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా జరిపారు ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లా రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగెల మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు స్వేఛాసమానత్వం బ్రతుకుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ద్వారానే సాధ్యమైందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆయన సూచించిన మార్గాలను అన్వేషిస్తూ సోదరభావంతో మెలగాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకే కాక ప్రపంచ జ్ఞానమేధావిగా కీర్తింపబడ్డా ఆయనను ప్రతి ఒక్కరూ కీర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి టౌన్ ఇంచార్జ్ ఎమ్మెస్ మహబూబ్ బాషా సిరివెళ్ల మండల నాయకులు పెసరాయి చాంద్ బాషా, బాలయ్య, రాంపల్లి రామకృష? ,దాదిరామిరెడ్డి ,డాలు రత్నమయ్య మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు. ప్రతినిధి ఏప్రిల్ 14 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని పాండురంగ స్వామి గుడి వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకొని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని భారత రాజ్యాంగంలో అనేక విధాలుగా అందరూ సమానమే అనే ఆర్టికల్స్ను ఆయన రూపొందిస్తే దానితో తుంగలో తొక్కి చాలామంది అగ్రవరా?లు దళితులపై దాడులు చేస్తున్నారు మహిళలపై దాడులు అనేకం జరుగుతున్న వాటిపైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉందని కులాలు మతాలు కాకుండా అందరూ సమానమే అనే నినాదంతో దేశం ముందుకు వెళ్లాలని ఆ మహనీయుని జయంతి రోజు స్మరించుకోవడం చాలా సంతోషమైన విషయమని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహులు మాదిగ ఓబులేష్ కత్తి జగన్ బయన్న శ్రావణ్ రంగనాయకులు దాసు నరసింహ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు



## అస్పృశ్యతను రూపుమాపాలంటే ఉన్నత విద్యతోనే సాధ్యం : సిఐ మంజునాథ్




మంత్రాలయం పల్లె వెలుగు. ప్రతినిధి.. అస్పృశ్యతను రూపుమాపాలంటే ఉన్నత విద్యతోనే సాధ్యమని కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ బీఏ మంజునాథ్ అన్నారు..సోమవారం వాడవాడల్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోసిగిలోని కడపాళ్యం నుండి నడిమిపాలెం, సిద్ధపపాలెం మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అక్కడినుండి కోసిగి రైల్వే గేట్ దగ్గర ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ చేరుకొని భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరెప్ప అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ , కోసిగి ఎస్ఐ హనుమంత్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ కుమార్ లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి చింతకుంట సామెల్, ట్రెజరర్ శ్రీరాములు, సభ్యులు దుర్గప్ప,దళిత సీనియర్ నాయకులు ఎస్.మాణిక్యరాజు, రాజు, సీనియర్ పాత్రికేయులు రామన్న, విజయ్ కుమార్, ఈరన్న, పాస్టర్ రామన్న, పల్లిపాడులోకేష్, అగ్గి నరసయ్య, చింతకుంట నాగరాజు, శ్రీరాములు, మారెప్ప, అంజి, రాజు, ఎంపీటీసీ రాజు దేవన్న, సల్మాన్ రాజు, నరసింహులు,నరసయ్య, వీరేష్,తోపాటు ఉత్సవ కమిటీ నాయకులు, కళాకారుడు రంగన్న ఆని గ్రామాల నుండి పెద్దలు యువకులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా..



పల్లె వెలుగు. వెలుగోడు : కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా వెలుగోడు మాధవరం గ్రామాలలో సీసీ రోడ్లు కస్తూరిబా ఆశ్రమ పాఠశాల ప్రహరీ గోడ గేటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి పాల శంకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం డా. జాకీర్ హుస్సేన్ రఘు స్వామి రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ మోమిన్ రసూల్ మీసేవ రజి ఇంతియాజ్ ఆ సార్ వజీర్ మస్తాన్ డీజల్ రమణా అల్లు రెడ్డి శివారెడ్డి పాల్గొన్నారు

# దోపిడీలు, బందిపోటు దొంగతనము కేసులలో ముద్దాయి అరెస్టు

**-05 తులాల బంగారు 30 తులాల వెండి 12 వేల నగదు స్వాధీనం**

**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 . పల్లె వెలుగు. ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ కుమారి మంద జావళి ఆల్ఫోన్స్ ఆద్వర్యంలో పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి ,ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి , పాణ్యంసిబ్బంది బాష,రఫి, నాగార్జున, వెంకటేశ్వర్లు, సూర్య, క్రిష? మరియు సిబ్బంది చంద్ర శేఖర్, ఇబ్రహిం, యేసుదాసు గంగారం, క ృష?య్య నాయుడు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, నాగరాజు, మాలిక్ బాష మరియు ఇస్మాయిల్ లు 2019 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల మరియు గుంటూర్ జిల్లాల పోలీసు స్టేషన్ల పరిధిలలో బందిపోటు, దోపిడీలు, మరియు దొంగతనాలకు పాల్పడుతూ పోలీస్ లకు దొరకకుండా తప్పి%శీ%చుకొని తిరుగు తున్న పాణ్యం చెంచు కాలనీకి చెందిన మరియు ప్రస్తుతము పాములపాడు మండలము వేంపెంట గ్రామము, జగన్ కాలనీలో నివాసము ఉంటున్న చెంచు మేకల హనుమంతు ఏ హనుమంతు, వయస్సు 25 సంవత్సరములు అను అతనిని ఈ దినము అనగా 14.04.2025 వ తేది సాయంత్రము 4.30 గంటల సమయములో పాణ్యం మండలము, సుగాలిమెట్ట గ్రామము సమీపంలో గల జంబులమ్మ గుడి ఆర్చి వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి బంగారు మరియు వెండి ఆభరణములను మరియు కొంత నగదును సీజ్ చెయ్యడమైనది.ముద్దాయి మేకల హనుమంతు చెంచు దాసరి అంకన్న, చెంచు సుంకన్న మరియు చెంచు దాసరి హరిచంద్రుడు ఏ హరిచంద్ర ఏ చంద్ర అను వారితో కలిసి జల్సాలకు అలవాటు పడి పాణ్యం మరియు నంద్యాల చుట్టు పక్కల గ్రామములలో రాత్రి సమయములలో పరిధిలలో బందిపోటు, దోపిడీలు మరియు దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు. వీరు గతంలో నంద్యాల జిల్లాలోని పాణ్యం, నంద్యాల తాలూకా, బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిదిలలో సుమారు 21 బందిపోటు, దోపిడి మరియు దొంగతనం కేసులలో మరియు గుంటూరు జిల్లాలో కూడా బందిపోటు మరియు దారి దోపిడిలు చేసినారు, ఇతనితో పాటు గుంటూరు జిల్లాలో బందిపోటు, దారి దోపిడి చేసిన (1) ఆకుల లింగమయ్య, (2) దాసరి ఓబులేసు (3) దాసరి లింగమయ్య (4) ఇండ్ల రమణయ్య లకు మేడికొండనురు



పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన నేరములకు యావజ్జీవ శిక్ష పడినది. అదే విదముగా ఈదలపాడు పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన రెండు కేసులలో ఒక్కొక్క కేసులో 7 సంవత్సరముల శిక్ష పడింది.

ఇతను చాలా రోజుల నుండి కేసులలో ముద్దాయి అయినప్పటికి ఎవరికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతు నేరములు చేస్తూ ఉన్నాడు. ఈ సందర్భంగా కర్నూల్ డిఐజి కోయల ప్రవీణ్ కుమార్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , నంద్యాల ఏ ఎస్పీ యగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ కుమారి మంద జావలి ఆల్ఫోన్స్ నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషి%శీ%చిన పోలీస్ ఆఫీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

## పి. టి. ఐ ల పదవి విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని వినతి



ఎర్రగుంట్ల పల్లె వెలుగు. ఏప్రిల్ 14 రాష్ట్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లలో డ్రాయింగ్, క్రాఫ్ట్, పీఈటి, సంగీతం, మరికొన్ని విభాగాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్న వారి పదవి విరమణ వయసు 62 ఏళ్లకు పెంచేందుకు క ృషి చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం( ఎస్ టి యు ) ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డిని పార్ట్ టైం టీచర్ల సంఘం (138/2017) రాష్ట్ర అధ్యక్షుడు హాజీ మలంగ్, కోశాధికారి బద్వేలి చిన్న వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరదేశి ఓబన్న కోరారు. కడప జిల్లా ఎర్రగుంట్ల లోని ఆయన నివాసంలో సోమవారం పి టి ఐ ల సంఘం నాయకులు ఆయన్ను మర్యాదపూర్వంగా కలిశారు. ఆయనకు సమస్యలను వివరిస్తూ పి. టి. ఐ లను ఒకేషనల్ టీచర్లుగా మార్చి , కనీస వేతనం అమలు చేసేందుకు క ృషి చేయాలని ఆయనకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని త్వరలోనే విద్యాశాఖ ఉన్నతాధికారుల దుష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసేందుకు క ృషి చేస్తామని మల్లు రఘునాథరెడ్డి హామీ ఇచ్చినట్లు పి టి ఐ నాయకులు తెలిపారు. కడప జిల్లా కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, చిన్నయ్య, వసుధ, పాల్గొన్నారు.

## దేశ గతిని మార్చిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మంత్రి సవిత



అమరావతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14పల్లె వెలుగు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఘన నివాళు లర్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దేశ గతిని మార్చిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన క ృషి చిరస్మరణీయదళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కర్ ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకే అంబేద్కర్ జీవితం అంకితం : మంత్రి సవిత అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శంఅంబేద్కర్ బాటలో పయనిస్తున్న సీఎం చంద్రబాబు ఎస్సీల అభ్యున్నతికి, పీ–4కు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు

# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

ఒంటిమిట్ట ప్రతినిధి పల్లె వెలుగు. ఏప్రిల్ 14 కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామం దగ్గర కడప చెన్నై ప్రధాన రహదారి పైన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మ ృతిచెందగా ఇద్దరికీ గాయాలైనట్లు తెలుస్తుంది. ఒంటిమిట్ట సీఐ బాబు ఎస్ఐ శివప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై విచారణ చేపట్టారు ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు కడప నుంచి తిరుపతికి వెళుతుండగా తిరుపతి నుంచి నంద్యాలకు వస్తున్న బొలోరాను ఎదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది అలాగే బస్సు వెనకాల హైవే పెట్రోల్ పోలీసులు వాహనం కూడా ఈ ప్రమాదానికి గురైంది బస్సు బోలోరా ఢీకొన్న తర్వాత వెనుక నుంచి వస్తున్న హైవే పెట్రోల్ పోలీసు వాహనం మళ్ళీ బోలోరా వాహనాన్ని ఢీకొనడంతో పోలీసు వాహనం పక్కనున్న చెట్టు ఢీకొన్నది అయితే ఇక్కడ జరిగిన ప్రమాదం పై పూర్తి క్లారిటీ బస్సు డ్రైవర్ ఇవ్వడం లేదు స్థానికులు చెప్పే విధానం ఒక విధంగా ఉంటే ఆర్టీసీ బస్సు డ్రైవర్ ప్రమాదంపై చెబుతున్న వివరణ మరోలా ఉంది...

మొత్తానికైతే ఈ ప్రమాదంపై పూర్తి క్లారిటీ అనేది రావడం లేదు ప్రమాదం జరిగిన ప్రదేశంలో మాత్రం స్థానికంగా అక్కడ చూసినవారు అతివేగం వలన ఈ ప్రమాదం జరిగింది అని చెప్తున్నారు.



## క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి వైద్యాధికారులకు మంత్రి మండిపల్లి సూచన



కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14 పల్లె వెలుగు. .కడప నడింపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి ఆరా ఆర్టీసీ బస్సు, బొలేరో వాహనాన్ని ఢీకొన్న జీపు, ఘటనలో ముగ్గురు మ ృతి చెందటం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి మ ృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన మంత్రి క్షతగాత్రుల మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు మంత్రి సూచన ఘటన ప్రదేశంలో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలు. స్కార్పియో లో అక్కడికక్కడే మ ృతి చెందారు ఒకరి పరిస్థితి విషమం వాసులుగా పోలీసులు గుర్తింపు పోలీస్ వాహనంలో ప్రయాణిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గాయాలు ఆస్పత్రికి తరలింపు మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## మహానంది సమీపంలోని అరటి తోటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

# హత్యనా.. ఆత్మహత్యనా.?





మహానంది ఏప్రిల్ 14 పల్లె వెలుగు. మహానంది సమీపంలోని తెలుగుగంగ ప్రదాన కాలువ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ఉన్న అరటి తోటలో గుర్తుతెలియని వ్యక్తి మ ృతదేహం లభ్యమైనట్లు నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.సోమవారం ఉదయం అరటి తోటలో గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మ ృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందజేశారని తెలిపారు.సమాచారం అందుకున్న నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.అదేవిధంగా నంద్యాల ఫోరంసిక్ విభాగం నిపుణులు కూడా ఈ ఘటనపై హత్యనా, ఆత్మ హత్యనా అనే కోణంలో విచారణ చేపట్టారు.అరటి తోటలోని చెట్టుకు కండువా కట్టి ఉండడాన్ని పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.మ ృతుడికి సుమారు 40 నుంచి 50 సంవత్సరాల వయసు ఉంటుందని, మ ృతుడు కాలిన గాయాలతో చనిపోయి ఉన్నాడని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు.అతని మెడలో ఆంజనేయస్వామి తాయత్తు ఉందని,కుడి కాలికి నల్ల దారం, ఎర్రటి మొలతాడు, బట్టతలతో ఉన్నాడని, బ్రౌన్ కలర్ చెప్పులు ధరించి ఉన్నాడని తెలిపారు.మ ృతిని సమాచారం తెలిస్తే 9121101093 అనే నెంబర్ కి సమాచారం అందించాలని తెలిపారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మహానంది,ఏప్రిల్ 14 పల్లె వెలుగు.):- ఉపాధి కూలీలకు వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..9 వారాల నుండి ఉపాధి కూలీల వేతనాలు, పేస్లిపులు ఇవ్వడం లేదని తెలిపారు.కూలీలు పనిచేసే ప్రదేశంలో త్రాగునీరు, వసతి, మెడికల్ కిట్లు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు లాంటి కనీస సౌకర్యాలు ఏమాత్రం కల్పించడం లేదన్నారు.పనిచేయడానికి అవసరమైన పనిముట్లను కూడా ఇవ్వడం లేదన్నారు. పనిచేసే ప్రదేశంలో పాము, తేళ్ళు, తేనెటీగలు, వడదెబ్బ లాంటి ప్రమాదాలు జరిగి కూలీలు చనిపోతున్న వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సహకారాలు అందడం లేదన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఉపాధి కూలీలకు ప్రభుత్వాలు కేంద్ర ,రాష్ట్రవెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, పెరిగిన ధరల కనుగుణంగా కూలీలు రేట్లు పెంచాలని, పని దినాల సంఖ్యను పెంచాలని, బడ్జెట్లో ఉపాధి పనులకు నిధులు అధికంగా కేటాయించాలని, అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాలో ఇలా కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు, మండల కార్యదర్శి కోటకొండభాష , గాజులపల్లె నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి

**ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి, రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు**

**దళితుల భారీ ర్యాలీతో దద్దరిల్లిన ఎమ్మిగనూరులో**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన ప్రజాస్వామిక రాజ్యాంగమే భారతదేశానికి దిక్సూచి అని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం,చైర్మన్ పరిగెల భాస్కర్,ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి డా. మల్లెల ఆల్ ఫ్రె డ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయ ఆవరణం నందు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి – 2025 ఆధ్వర్యంలో... డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతోత్సవ సభను, భారత రాజ్యాంగం వజ్రోత్సవ (75 ఏళ్ళ) వేడుకలను వేలాది మందితో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు టీచర్ ఆరెకంటి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. ముందుగా పట్టణంలో ఎం.బి. చర్చి దగ్గర నుండి సభా స్థలం వరకు దళిత, గిరిజన,బహుజనులతో... భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున డప్పులతో దరువు నిర్వహించారు. యువకులు చేత కర్రసాము విన్యాసాలు, కోలాటాలు, కర్నూలు నగరానికి చెందిన ప్రజానాట్యమండలి వారి న ృత్యాలు, అంబేద్కర్ పాటలతో... ఎమ్మిగనూరు దద్దరిల్లింది. గంటన్నరకు పైగా సాగిన ఈ ర్యాలీ ఓపెన్ టాప్ వాహనం పై దళిత నేతలు అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ రాజ్యాంగ పుస్తక ప్రతిమతో కూడిన రాజ్యాంగాన్ని చదువుదాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం నినాదం గల ప్ల కార్డ్స్ ను ప్రదర్శించారు.అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి గజమాలతో పూలమాలంకరణ చేసి ఘన నివాళులర్పించారు. ర్యాలీలో అడుగడుగునా బాణాసంచా పేల్చి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ర్యాలీ కొనసాగుతున్నంతసేపు పూల వర్షం కురిపించడం విశేషం. సభ ప్రారంభంకు ముందు ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో తల సేమియా బాధిత పిల్లల కోసం ఏర్పాటు చేసిన “రక్తదాన శిబిరాన్ని” ప్రారంభించారు. ఎందరో యువకులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సభలో టీచర్ పి.మాదన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ – రాజ్యాంగం అంశంపై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను, బహుమతులను అందజేశారు. దళిత నేతలంతా హక్కుల కోసం పోరాడుతామని ఐక్యతారాగాన్ని ప్రదర్శిస్తూ. సభలో చేతులెత్తి సంఘీభావం తెలియజేశారు. భారత దేశ సమగ్రత కోసం, సమైక్యత కోసం స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాత ృత్వం వంటి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ సేవలను కొనియాడారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య, మాల ఉ శేని, గంజహళ్లి మహదేవ్ మాదిగ,టీచర్ ఎరుకల క ృష?, యస్.రాజు, సోగనూరు ఆనందరావు, కనకవీడు రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, బుడగ జంగం రుద్రాక్షల దస్తగిరి, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల అంతోని, గుడికల్ దేవదాస్, కలుగొట్ల బుడగ జంగం రామరాజు, ఎరుకల శివ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి ప్రాణం తీసిన యువకులు



నెల్లూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్ 14 పల్లె వెలుగు. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపి ఇద్దరి ప్రాణాలు తీశారు మరో ఇద్దరు యువకులు.. రాపూరులోని తిక్కన వాటిక పార్కు వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. రాపూరు పట్టణానికి చెందిన గార్లపాటి సురేష్ (27), గంధం సరస్వతి (45) అనే ఇద్దరు బైకుపై పొలానికి వెళ్లి.. తిరిగి వస్తుండగా .. రాపూరు నుంచి చిట్వేల్ వైపు వేగంగా వెళ్తున్న కారు వారి బైకుని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మ ృతి చెందారు. మద్యం మత్తులో కారు నడిపిన ఇద్దరూ పరారవుతుండగా స్థానిక యువకులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు....

## దివ్యంగులకు రుణాలు, ఉపకారణాల పంపణి




అనంతపురం అర్బన్ ఏప్రిల్ 14 పల్లె వెలుగు. ప్రతినిధి అనంతపురం లో ఏ పీ విభిన్న ప్రతిభవంతుల, వయోవ ృద్దుల సహాయ సంస్థ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దివ్యంగుల

స్వయం ఉపాధి పథకం రుణాల ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు సాయం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తుందని, స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు.

# అంబేద్కర్ అందరివాడు



ప్యాపిలి, ఏప్రిల్ 14.(పల్లె వెలుగు.) :అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుంటూ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కాలనీ వాసులు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్,ఏ పి ఓ బి శ్రీవిద్య,డోన్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాజనారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు ఖాజాపీరా, ప్రిన్సిపల్ మధు,

ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సుందరం, ఆవుల నాగరాజు,ఆవుల రామక ృష?,వెంకటేష్, కలచట్ల జయరామయ్య,మత్తు బాబా,ఆవుల కమ్మ గిరి,తిమ్మరాజు, రాజశేఖర్, రాజశేఖర్,రమేష్,ఏసు, రాజశేఖర్, ఓబులేసు, రామచంద్రుడు, పకీరప్ప, ఏపీ ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షులు ఆవుల రాము,సతీష్,బిల్ కలెక్టర్ హరి, సుబ్బరాయుడు,నరేష్, చిరంజీవి,అనిల్,రవి,మిల్టన్, రాజు,సాగర్,చంద్ర,శ్రీకాంత్, రవితేజ, రఘు,రాముడు, రాంబాబు,రంగనాయకులు, నాగరాజు,దశరథ,సుధ,శివ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు. ఏప్రిల్ 14

నందవరం మండలం కనకవీడు ఎస్సీ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ నాయకులు ఎర్రన్న మాట్లాడుతూ ఇలాగే ప్రతి సంవత్సరం ప్రతి గ్రామాల్లో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో అంబేద్కర్ జయంతి పండుగల జరుపుకోవాలని డివిజన్ నాయకులు ఎర్రన్న అన్నారు జై భీమ్ నాయకులు ఆదోని డివిజన్ ఎర్రన్న , ఎస్ బి ఐ ఎంప్లాయ్ పవన్, కుమార్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాల నరసన్న , అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎర్రన్న, ఎల్ఐసి, ప్రభాకర్ రాజకుమార్, హుసేని, కిషోర్, విజయ్, దేవదాస్, చారు, శివ ,కళ్యాణ్, యువరాజ్, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారు



పల్లె వెలుగు. /జహీరాబాద్ : మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు

జహిరాబాద్: జహిరాబాద్ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహనికి పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు,మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని ప్రపంచం గుర్తించిన మేధావి అని, అంటరానితనం వీరోచిత పోరాటం చేసిన గొప్ప తిరుగుబాటుదారుడాని అన్నారు . దేశానికి రాజ్యాంగాన్ని అందించి అందరికీ సమాన హక్కులు కల్పించారని, ఓటు అనే ఆయుధాన్ని దేశ ప్రజలకు హక్కుగా ఇచ్చారని, దేశం కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు గారు,మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి గారు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ గారు,ఏఎంసీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసి అశోక్ గారు,కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు గారు, శుక్లవర్ధన్ రెడ్డి గారు,ఖాజా గారు, నాయీమ్ గారు, మొయిజ్ గారు, స్వామి గారు, వివిధ విభాగాల నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జన్మదిన వేడుకలు



వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య గారికి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతిలాల్ పార్వతి రెడ్డి వెల్దండ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బస్నమోని శ్రీను గుద్దటి కష్టాలు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.



కేసముద్రం, ఏప్రిల్ 14( పల్లె వెలుగు. కల్వల గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, పిఎసిఎస్ ధన్నసరి వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొడ్డు వెంకటేష్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమాజం లోని అసమానతలను రూపుమాపుతూ రాజ్యాంగ రూపకల్పన చేశారని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. రాజ్యాంగం వల్లనే ప్రతి ఒక్కరు రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొడ్డు వెంకటేష్ ని సన్మానించి అంబేద్కర్ చిహ్నంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మూరగుండ్ల యాదగిరి, కుదురుపాక ఉపేందర్, ఏదునూరి శ్రీనివాస్, రామచంద్రు, బొడ్డు భిక్షం, పెదగాని రవి, పొడేటి దినేష్, మెండు శేఖర్ రెడ్డి, సురేష్, యాకయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డా .బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్





పల్లె వెలుగు. /జహీరాబాద్:భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ మరియు వారి బృందం అందరూ కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ 134వ జయంతి సందర్భంగా డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి మన అందరికీ పండగ రోజు అన్నారు .బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగం వల్లనే ఈరోజు మనం స్వేఛగా ఉన్నాము .అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు వెనుకబడిన దళిత మరియు వెనుకబడిన వర్గాలకు మంచి చేయాలనే ఆలోచనతో రాశారు అన్నారు.అంబేద్కర్ గారిని ఏ కులానికి ఏ మతానికి అంటగట్టకూడదు ఎవరైతే వెనుక పడ్డారో ఎవరైతే అనగదొక్కబడుతున్నారో వాళ్లకు మంచి చేయాలని ఆలోచించిన గొప్ప మహానుభావుడనీ చెప్పారు ఇట్టి కార్యక్రమంలో దీక్ష సాక్షి సీఈఓ రత్నం,రాజ్ కుమార్, కనకరాజు, శ్రావణ్, ప్రేమ్ రాజ్, కుమార్,జోసెఫ్, బబ్లూ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 14 ( పల్లె వెలుగు.) ములుగు జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఘన నివాళులు అర్పించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి, యుగపురుషుడు బిఆర్ అంబేద్కర్ గారి ఆశయాలు సాకారం అయినప్పుడే వారికి ఘన నివాళులు అర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు. ప్రతి పౌరుడు తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకొని సమాజం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మహేందర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఒమర్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను హరిస్తున్న పాలకులు

### మనువాదుల అంతానికి అంబేద్కరిస్టులు, మార్క్సిస్టులు ఏకమవ్వాలి
### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



హనుమకొండ న్యూస్ టుడే: ఏప్రిల్ 14(పల్లె వెలుగు. )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,బహుజనులు ముందుకు సాగాలన్నారు. రానున్న రోజులలో మనువాదుల అంతానికి అంబేద్కరిస్టులు, మార్క్సిస్టులు కలిసి ముందుకు సాగాలని కోరారు. లాల్ జెండాలు ఎత్తుకొని అంతరాలు లేని నవ సమాజ నిర్మాణానికి ఉద్యమించాలని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తూ మనువాదాన్ని పరిపాలనలో బలవంతంగా చొప్పిస్తూ లౌకిక దేశాన్ని మనువాద దేశంగా మార్చే కుట్రలకు దిగుతున్నదని అన్నారు. రిజర్వేషన్ల ను ఎత్తివేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి వినాశకర విధానాలను విడనాడి లౌకిక పరిరక్షణకై పాటుపడాలని, లేనిచో ఐక్య ఉద్యమాలతోనే తిప్పికొడతామని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరా?కర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, నాయకులు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్, కండె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారా పేదల బతుకులలో వెలుగులు నింపిన మేధావి డాక్టర్ అంబేద్కర్: చిర్ర యాకాంతం గౌడ్.



కేసముద్రం, ఏప్రిల్ 14 పల్లె వెలుగు. మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు, రాజ్యాంగం ద్వారా పేదల బతుకులలో వెలుగులు నింపిన మేధావి డాక్టర్ అంబేద్కర్ అన్నారు. కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి, సబ్బండ వర్గాల వేగుచుక్క అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



నందవరం నంది పత్రిక ఏప్రిల్ 14 కర్నూలు జిల్లా నందవరం మండలం పులిచింత గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ర్యాలీతో ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా పూల్చింత గ్రామంలో ఉన్న మహనీయుల నిలువెత్తని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ పూల చింత గ్రామ అధ్యక్షులు పోతురాజు భాస్కర్ మాట్లాడుతూ ఈ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎంతో మన దేశానికి గొప్పవానీ కొనియాడారు అదేవిధంగా ఊరేగింపుతో ఎస్సీ కాలనీ నుండి బీసీ కాలనీ చుట్టూ ఊరు మొత్తం మహనీయుని చిత్రపటం పెట్టుకుని ఊరేగింపు ర్యాలీగా వచ్చారు ఈ కార్యక్రమానికి పూలు చింత గ్రామ సర్పంచ్ బండే గురురాజ్ పూల చింత జై భీమ్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఇర్మియా నరసింహులు నాగేష్ శాంతి రాజు చంటి నాగన్న ఏలీషా జార్జ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అమరాపురంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



అమరాపురం పల్లె వెలుగు. ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 జయంతి కార్యక్రమం పట్టణంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మండలంలోని దళిత నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై ఇషాక్ బాషా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ కే నరసింహమూర్తి మరియు మండల కన్వీనర్ గణేష్ తోటి నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేటి యువతకు ప్రజలకు సూర్తిదాయకమని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో ఎంతోమంది ఉన్నత శిఖరాలకు వెళ్లడం జరుగుతోందని అదేవిధంగా భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ సేవలను కొనియాడారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ వైకాపా సీనియర్ నాయకుడు వాగేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ ఎదుగుదలకు ఆర్థిక శాస్త్రవేత్తగా, సంఘసంస్కర్తగా, రాజకీయ నేతగా ఆయన చేసిన సేవలను భారతదేశ ఎన్నటికీ మరువదని, అంబేద్కర్ చూపిన అడుగు జాడల్లోనే నేటికీ మనం ముందుకు నడవడం ఎంతో ఆనంద దాయకమని తెదేపా నేతలు అన్నారు. అంబేద్కర్ శ్రృతి వనం నందు జయంతి వేడకలకు హాజరైన రాజకీయ ప్రముఖులకు దళిత నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున దళిత నాయకులు పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అలానే జయంతి వేడుకలకు హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఏ నారాయణప్ప, పేలుబండ ప్రసాద్, జయ కుమార్, చెన్నప్ప, జెకె నరసింహా మూర్తి మరియు అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం కావడం ఎంతో సంతోష దాయకమని వారు పేర్కొన్నారు.

## ఘోర ప్రమాదానికి కారణం మైన వాహనం స్వాధీనం




ధనపురం సత్యసాయి జిల్లా పరిగి మండలం లోని ధనపురం వద్ద ఘోర ప్రమాదానికి కారణమైన వాహనాన్ని యస్ ఐ నరేంద్ర బెంగుళూరు లో స్వాధీనం చేసుకొన్నారు. నిన్న ఉదయం ఆటో ను ఐచర్ వాహనం డీ కొనగా ముగ్గురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే ఈ ఘటన లో ఐ చర్ వాహన డ్రైవర్ పరరై బేగళూరు లో తాళదాచుకున్నాడు. ఉన్నంతధికారులు ఆదేశాలమేరకు యస్ ఐ తమ సిబంది తో వెళ్లి వాహన్ని సీజ్ చేసి పరిగి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు. ఘటన పై నమోదు చేశారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో విషాదం




ఉరవకొండ అనంతపురం జిల్లా ఏప్రిల్ 14 పల్లె వెలుగు. ఉరవకొండ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక వేల విషాద ఘటన జరిగింది. పెద్ద ముష్టి గ్రామానికి చెందిన నాగరాజు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. భోజనం చేసే సమయంలో ఒక్కసారిగా కుప్ప కూడిపోయాడు. స్థానికులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. స్థానిక బైపాస్ నుంచి పట్టణంలోకి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ వచ్చిన అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ, ఏప్రిల్, 15( పల్లె వెలుగు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు,అంబేద్కర్ జయంతి సందర్భంగా వెల్దండ మండల్ చేర్యూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరిలో ఉన్నత చదువులు చదివేలా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. యువత నూతన ఒరవడిని సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షుడు బచ్చలకూర శ్రీను,అధ్యక్షుడు కాటిక రవితేజ,మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి మైసయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ,కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్, ఎండి అలీలుద్దీన్, మాజీ వార్డ్ మెంబర్ రాజు, లాలయ్య,భీమరాజు, ఎల్కాస్కాన్ పేట మహేష్, చెరుకూరి బ్రహ్మం,చంద్రయ్య,పున్న జంగయ్య, తిరుపతయ్య, రమేష్ పాల్గొన్నారు

## చొక్కన్నపల్లి గ్రామంలో లో పూలే అంబేద్కర్ విగ్రహావిష్కరణ



వెల్దండ మండల లోని చొక్కన్నపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయులు పూలే భారత్నరత్న రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్ అంబేద్కర్ గార్ల విగ్రహాలను ఈ రోజు ఘనంగా తాండ్ర జంగయ్య,ఈదులపల్లి జంగయ్య ( టీచర్ ),కొయ్యాల పుల్లయ్య ఈదులపల్లి జంగయ్య పూల మాలలతో ఘనంగా ఆవిష్కరించి మహనీయుల గురించి గ్రామస్థులకు వారి సూర్తేని నింపారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు ఈదులపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షుడు కొమ్ము నాగయ్య, కోశాధికారి తాండ్ర సాయిలు, మరియు యువకులు ఈదులపల్లి మల్లయ్య, కొమ్ము రమేష్, గోరటి రాజశేఖర్, కొయ్యల మల్లయ్య, తాండ్ర సిద్దు మరియు గ్రామస్తులు అందరూ కలసి విజయవంతం చేశారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com